# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 12 | సంచిక : 214 | బుధవారం 24-12-2024 | పేజీలు : 8 | వెల-6




## ధాన్యం కొనుగోళ్లు భేష్..

**సంతృప్తికరంగా ధాన్యం సేకరణ కేంద్రాల పనితీరు..**
**దండిగా ధాన్యం..నిండుగా నిధులు..**
**ఇంతవరకు రూ. 642.82 కోట్ల విలువైన 2.79 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు..**

ఏలూరు, చీఫ్ బ్యూరో డిశంబరు,24: పల్లె వెలుగు

ఏలూరు జిల్లాలో ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లు వేగంగా జరుగుతుంది. రైతుల నుంచి చేపడుతున్న ధాన్యం కొనుగోళ్లు, బిల్లుల చెల్లింపులపై రైతులు స ౄంత ౄప్తి వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో రైతుల నుంచి ప్రభుత్వం ధాన్యం సేకరిస్తున్న విధానం బాగుందని పలువురు రైతులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. జిల్లాలో పలుమార్లు పర్యటించి ధాన్యం సేకరణ తీరును జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజరు వి. శ్రీలక్ష్మి మాట్లాడుతూ శ్రీయుత జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, శ్రీయుత జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి ల ప్రత్యేక పర్యవేక్షణలో జిల్లాలో ఖరీఫ్ ధాన్యం కొనుగోలు సాఫీగా, సజావుగా జరుగుతుందన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుట కొరకు జిల్లా యంత్రాంగం క్షేత్ర స్థాయి పర్యవేక్షణ నిమిత్తం మండలాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించారన్నారు. ప్రస్తుత ఖరీఫ్ లో రైతుల నుంచి 244 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇంతవరకు 35 వేల 706 మంది రైతుల నుంచి 2,79,534 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు.

-మిగతా 2లో



## 3 గంటలకు పైగా అల్లు అర్జున్ విచారణ

### ఎవరితోనూ మాట్లాడకుండా వెళ్లిపోయిన అర్జున్

- అల్లు అర్జున్ స్టేట్మెంట్‌ను రికార్డ్ చేసిన పోలీసులు
- న్యాయవాది సమక్షంలో విచారణ జరిపిన పోలీసులు
- సెంట్రల్ జోన్ డీసీపీ ఆధ్వర్యంలో విచారణ

-మిగతా 2లో



**ప్రధాన నిందితుడు ఆంటోనీ అరెస్ట్**

సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనకు అల్లు అర్జున్ బౌన్సర్ ఆంటోనీయే ప్రధాన కారణమని పోలీసులు గుర్తించారు. అతనిని అరెస్ట్ చేసిన పోలీసులు సీన్ రీకన్‌స్ట్రక్షన్ కోసం అతనిని థియేటర్ వద్దకు తీసుకు వెళ్లనున్నారు. ఈవెంట్లలో బౌన్సర్లకు ఆర్గనైజర్‌గా ఆంటోనీ వ్యవహరిస్తున్నట్లు గుర్తించారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో అల్లు అర్జున్ ఏ11 నిందితుడిగా ఉన్నారు. అతను మధ్యంతర బెయిల్‌పై బయట ఉన్నారు.



## వైఎస్ కు నివాళి అర్పించిన జగన్

**బెంగుళూరు నుంచి ఇడుపులపాయకు చేరుకున్న జగన్**
**ఎస్టేట్ లో ఉన్న చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న జగన్**
**మధ్యాహ్నం 3.30 గంటలకు పులివెందులకు బయల్దేరనున్న వైసీపీ అధినేత**

తన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సమాధి వద్ద వైసీపీ అధినేత జగన్ నివాళి అర్పించారు. ఈ ఉదయం బెంగళూరు నుంచి ఇడుపులపాయకు జగన్ వచ్చారు. తండ్రికి నివాళి అర్పించిన అనంతరం ఇడుపులపాయ ఎస్టేట్ లో ఉన్న చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో జగన్ పాల్గొన్నారు. ఈ వేడుకల్లో జగన్ కుటుంబ సభ్యులు, కడప ఎంపీ అవినాశ్ రెడ్డి పాల్గొన్నారు.

కాసేపట్లో ఆయన కడప నియోజకవర్గ నేతలతో సమావేశమవుతారు. మధ్యాహ్నం 3.30 గంటలకు ఆయన ఇడుపులపాయ నుంచి పులివెందులకు బయల్దేరుతారు. పులివెందులలోని నివాసంలో బస చేస్తారు.

27వ తేదీ ఉదయం 9 గంటలకు పులివెందుల విజయా గార్డెన్స్ లో జరిగే వివాహానికి హాజరవుతారు. ఆ తర్వాత పులివెందుల నుంచి బెంగళూరుకు తిరుగుపయనమవుతారు.

## వర్సిటీలకు వీసీల నియామకంపై దృష్టి సారించిన మంత్రి నారా లోకేశ్









## కేసీఆర్, హరీష్‌రావుకు హైకోర్టులో ఊరట

**మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్ కుంగుబాటు కేస విచారణ కోసం కేసీఆర్, హరీశ్‌రావుకు భూపాలపల్లి జిల్లా కోర్టు ఆదేశాలు**
**జిల్లా సెషన్స్ కోర్టు ఇచ్చిన ఆ ఆదేశాలను సస్పెండ్ చేసిన హైకోర్టు**

మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటు విషయంలో విచారణకు హాజరు కావాలంటూ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావుకు భూపాలపల్లి జిల్లా కోర్టు ఇచ్చిన ఆదేశాలను హైకోర్టు సస్పెండ్ చేసింది. జిల్లా సెషన్స్ కోర్టు ఇచ్చిన ఆదేశాలు సరిగా లేవని న్యాయమూర్తి పేర్కొన్నారు. బ్యారేజీ కుంగుబాటుకు కేసీఆర్, హరీశ్‌రావు కారణమంటూ జిల్లా కోర్టులో పిటిషన్ వేసిన రాజలింగమూర్తికి న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది.

ఈ అంశంలో జిల్లా కోర్టుకు విచారణ పరిధి లేదని కేసీఆర్, హరీశ్‌రావు తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈ సందరరేగా ఇంతకుముందు హైకోర్టు, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను న్యాయవాది గుర్తు చేశారు.

ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు భూపాలపల్లి జిల్లా కోర్టు ఇచ్చిన ఆదేశాలను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. తదుపరి విచారణను జనవరి 7వ తేదీకి వాయిదా వేసింది.


ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రజలకు మరియు పాత్రికేయులకు, మిత్రులకు

క్రిస్మస్ శుభాకాంక్షలు

ఎడిటర్ : మహేష్ యాదవ్




## గవర్నమెంట్ వర్సెస్ గ్లామర్ ఫీల్డ్

**పుష్ప సినిమాను మించిన ట్విస్ట్‌లు. ప్రతి మూమెంట్‌లో సెన్సేషన్. ప్రతి ఎపిసోడ్‌లో ఎలివేషన్స్.. మధ్య మధ్యలో డైలాగ్ వార్.. మొత్తానికి సంధ్య థియేటర్ తొక్కిసలాట ఎపిసోడ్ రోజుకో టర్న్ తీసుకుంటుంది. తగ్గేదేలే అని అల్లు అర్జున్.. తగ్గాల్సిందేని రేవంత్ సర్కార్ దూకుడు పెంచుతున్నాయి. గ్లామర్ ఫీల్డ్ వర్సెస్ గవర్నమెంట్‌గా మారిన ఈ వ్యవహారంలో ఫైర్ ఎవరు? ఫ్లవర్ ఎవరు..?**

## వాజ్‌పేయి జీవితం ప్రతి ఒక్కరికి మార్గదర్శకం..

- మాజీ ప్రధాని వాజపేయి శత జయంతి సందరరేగా పవన్ నివాళి
- ఈ సందరరేగా అటల్‌జీని ప్రశంసలతో ముంచెత్తిన జనసేనాని
- మాతృభూమి స్వేఛ్ఛకోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడని ప్రశంస
- ఆయన పదాలు, పద్యాలు లక్షలాది మంది హృదయాలను తాకాయన్న పవన్
- వాజ్‌పేయి దేశాన్ని ఐక్యత వైపు పరుగులు పెట్టించారని కితాబు

2లో




మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి శత జయంతి సందరరేగా ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ మంగళవారం ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఆయనకు నివాళి అర్పించారు. ఈ సందరరేగా

# ధాన్యం కొనుగోళ్లు భేష్..

రైతు కోరిన రైస్ మిల్లుకు తరలించేందుకు 82,64,849 గోనే సంచులను 2345 వాహనములను వినియోగించారు. ఇంతవరకు 642.82 కోట్ల రూపాయల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేయగా అందులో ఇప్పటికే 584.95 కోట్ల రూపాయలను రైతుల యొక్క వ్యక్తిగత ఆధార్ అనుసంధానిత బ్యాంక్ ఖాతాలలో జమచేశారు. మరో రూ. 56.19 కోట్ల జమ చేయు ప్రక్రియలో ఉందన్నారు.అదేవిధంగా గత ధాన్యం బకాయిలకు సంబంధించి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా రైతులకు రూ.472 కోట్లు కూటమి ప్రభుత్వం చెల్లించింది.

ధాన్యం కొనుగోలు, బిల్లుల చెల్లింపులు భేష్.

ధాన్యం కొనుగోలు, చెల్లింపుల గురించి పులువురు రైతులు అభిప్రాయాలు ఈ విధంగా ఉన్నాయి..

ఏలూరు అర్బన్ మండలానికి చెందిన ఓసూరు శ్రీనివాసరావు రైతు మాట్లాడుతూ రైతుల నుంచి ప్రభుత్వం ధాన్యం సేకరిస్తున్న విధానం బాగుందన్నారు. 242, 243, సర్వే నెంబర్లలలో వరిసాగు చేయగా 133 బస్తాల ధాన్యాన్ని పోణంగి రైతుసేవా కేంద్రానికి ఇవ్వడం జరిగిందన్నారు. ధాన్యానికి సంబందించి రూ. 1,22,360/- లు రావాల్సి ఉండగా కేవలం 24 గంటల్లో తన ఖాతాకు జమ అయిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు.

వేలేరుపాడు మండలానికి చెందిన కొర్రి సుగుణ మాట్లాడుతూ జిల్లాలో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు, బిల్లుల చెల్లింపు భేషుగ్గా ఉందన్నారు. తాము 5 ఎకరాల్లో వరిసాగు చేశామన్నారు. ఉంగుటూరు మండలానికి చెందిన ఎల్లావుల తమ్మయ్య మాట్లాడుతూ 24 గంటల్లోగా తన ఖాతాలో ధాన్యం సొమ్ము జమ అయినట్లు తన సెల్ ఫోన్లో మెసేజ్ రావడం సంతోషంగా ఉందన్నారు. 2.65 ఎకరాలను ఈ-క్రాఫ్ లో నమోదు చేశామన్నారు. తమ ధాన్యాన్ని కాగుపాడు రైతు సేవాకేంద్రానికి ఇచ్చామని అందుకు సంబంధించి రూ. 1,71,120/-లు సొమ్ము ధాన్యం రైస్ మిల్లుకు చేరిన 24 గంటలలోనే తమ ఖాతాకు సదరు సొమ్ము జమఅయిందన్నారు. భీమడోలు మండలం ఖండవు ఆంజనేయులు మాట్లాడుతూ ధాన్యాన్ని రైతు నేరుగా రైస్ మిల్లును కూడా ఎంచుకొనే పద్ధతి ఏర్పాటు చేయడం రైతులకు ఎటువంటి ఇబ్బంది తలెత్తలేదన్నారు. రూ. 94,760 విలువైన ధాన్యాన్ని అంబరుపేట రైతు సేవాకేంద్రానికి తరలించామన్నారు. సంబంధిత సొమ్ము 24 గంటల్లోగా తమ బ్యాంకు ఖాతాకు జమ అయిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు.

కైకలూరు మండలం అర్జ యోహాన్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో తీసుకువచ్చిన మార్పుల వలన ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లలో ఎటువంటి ఇబ్బందులు ఎదురవ్వలేదన్నారు. ఈ-క్రాఫ్ లో 3.14 ఎకరాలు పంట నమోదు చేశామన్నారు. రూ. 2,02,400 విలువైన ధాన్యాన్ని తామరకొల్లు రైతు సేవాకేంద్రానికి అందజేశామన్నారు. తమకు రావల్సిన సొమ్ము కేవలం 24 గంటల్లోగా తన బ్యాంకు ఖాతాకు జమ అయిందని తెలిపారు.

# 3 గంటలకు పైగా అల్లు అర్జున్ విచారణ...

సినీ నటుడు అల్లు అర్జున్ విచారణ పూర్తయింది. చిక్కడపల్లి పోలీసులు దాదాపు మూడున్నర గంటల పాటు ఆయనను విచారించారు. విచారణ తర్వాత చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ నుంచి వెళ్లిపోయారు.

అల్లు అర్జున్ ఎవరితోనూ మాట్లాడకుండా కారు ఎక్కి వెళ్లిపోయారు. విచారణ ముగిశాక అల్లు అర్జున్ ను పోలీసులు కట్టుదిట్టమైన భద్రత మధ్య ఆయన ఇంటికి తీసుకువెళ్లారు.

విచారణ కోసం ఈరోజు ఉదయం పదకొండు గంటలకు అల్లు అర్జున్ చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. న్యాయవాది అశోక్ రెడ్డి సమక్షంలో పోలీసులు అతనిపై ప్రశ్నల వర్షం కురిపించారు. అల్లు అర్జున్ స్టేట్‌మెంట్‌ను పోలీసులు రికార్డ్ చేశారు.

సెంట్రల్ జోన్ డీసీపీ ఆకాంక్ష్ యాదవ్ ఆధ్వర్యంలో అల్లు అర్జున్‌ను విచారించారు. ఏసీపీ రమేశ్, ఇన్‌స్పెక్టర్ రాజునాయక్, న్యాయవాదులు విచారణలో ఉన్నారు. అల్లు అర్జున్‌ను 50 వరకు ప్రశ్నలు అడిగినట్లుగా తెలుస్తోంది. పలు ప్రశ్నలకు ఆయన మౌనం వహించారు.

## టిడిపి సీనియర్ నాయకుడు భార్గవ్ రామ్ కలిసిన బబ్బూరి వెంకటస్వామి



ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 24 పల్లె వెలుగు రైతుల నీటి సంఘాల డిస్ట్రిబ్యూటర్ కమిటీ డీసీ(8)అధ్యక్షులుగా ఎన్నికైన బబ్బూరి వెంకటస్వామి మంగళవారం ఆళ్లగడ్డ పట్టణంలో భూమా నివాసంలో ఆళ్లగడ్డ టిడిపి సీనియర్ నాయకులు భార్గవ్ రామ్ ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేశారు. ఈ సందర్భముగా ఆయన డిస్ట్రిబ్యూటర్ కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలిపారు

### బయలు వీరభద్రస్వామికి ప్రదోషకాల అభిషేకం

శ్రీశైలం డిసెంబర్ 24 పల్లె వెలుగు )లోకకల్యాణం కోసం దేవస్థానం (24.12.2024) సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించనున్నది.

ప్రతీ మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలు వీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించబడుతున్నాయి.

బయలు వీరభద్రస్వామివారు శివభక్తగణాలకు అధిపతి. అదేవిధంగా శ్రీశైలక్షేత్రపాలకుడుగా క్షేత్రానికి ఆరుబయట ఉండి, ఎటువంటి ఆఛాదేన, ఆలయం లేకుండగా బయలుగా దర్శనమిస్తాడు కనుక ఆయనకు బయలువీరభద్రస్వామి అని పేరు వచ్చింది. ప్రసన్నవదనంతో కిరీట ముకుటాన్ని కలిగి దశభుజుడైన స్వామివారు పది చేతులలో వివిధ ఆయుధాలతో దర్శనమిస్తాడు. స్వామివారికి క్రిందివైపులో కుడివైపున దక్షుడు, ఎడమవైపున భద్రకాళి దర్శనమిస్తారు. ఈ స్వామిని దర్శించినంత మాత్రానే ఎంతటి క్లిష్ట సమస్యలైనా తొలగిపోతాయని, వ్యాధులు నశించి ఆయురారోగ్యాలు చేకూరుతాయని ప్రసిద్ధి.

ముఖ్యంగా ఆగమసంప్రదాయంలో క్షేత్రపాలక పూజకు చాలా విశేషస్థానం ఉంది. క్షేత్ర పాలకుడు పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయబాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు. మంగళవారం, ఆదివారం మరియు అమావాస్య రోజులలో చేసే వీరభద్రపూజ అనేక ఫలితాలు ఇస్తుందని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి. ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోషాలు, దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి. అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి.

ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.



## ఆరాధన గురు పూజ మహోత్సవంలో పాల్గొన్న దురుగడ్డ అనురాధ దురుగడ్డ సావిత్రమ్మ

ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 24 పల్లె వెలుగు ఆళ్లగడ్డ విశ్వరూప నగర్ శ్రీ శ్రీ కాళికామాత దేవాలయ కమిటీ అధ్యక్షుడు ప్రముఖ శిల్పి దురగడ్డ రవీంద్ర చారి మహిళా కమిటీ అధ్యక్షురాలు దురగడ్డ అనురాధ ఉపాధ్యక్షురాలు దురగడ్డ సావిత్రమ్మ ఆధ్వర్యంలో నేడు కందిమల్లాయపల్లి జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠం లో వెలసిన పరమేశ్వరి స్వరూపిణి శ్రీ జగన్మాత ఈశ్వరి మహాదేవి ఆరాధన గురు పూజ మహోత్సవం లో పాల్గొనీ ప్రత్యేక పూజలు చేశారు కాళికామాత మహిళ కమిటీ సభ్యులు ముందుగా జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం భవిష్యత్ మఠాధిపతులు శ్రీ వెంకటాద్రి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు వెంకటాద్రి స్వామి మహిళా కమిటీ అధ్యక్షురాలు దురగడ్డ అనురాధ ఉపాధ్యక్షురాలు దురగడ్డ సావిత్రమ్మ నీ స్వామి వారు సన్మానించారు జగన్మాత ఈశ్వరి మహాదేవి మఠాధిపతులు శ్రీ వీర శివకుమార్ స్వామి ఆశీస్సులు తీసుకొని గ్రామ దేవత పోలేరమ్మని దర్శించుకున్నారు సిద్ధమూర్తి (సిద్దయ్య స్వామి)ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు అనంతరం జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారు స్వహస్తాలతో శిల్పికరించి ప్రతిష్టించిన అల్లాడుపల్లి వీరభద్ర స్వామినీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలో విశ్వకర్మ చారి ఆలయ మహిళ కమిటీ సభ్యులు పాల్గొన్నారు





## క్రిస్మస్ క్రికెట్ టోర్నమెంట్ విజేత చిన్నిప్రేమ్ లాల్ టీం.

నందికొట్కూర్ డిసెంబర్ 24 పల్లె వెలుగు క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే గిత్త జయసూర్య, టిడిపి నంద్యాల పార్లమెంటు ఇంచార్జ్ మాండ్ర శివ నంద రెడ్డి సహకారంతో మంగళవారం నందికొట్కూరు పట్టణంలోనే నాగలూటి రోడ్డు లోని క్రీడా మైదానంలో ఏబీయం సంఘం క్రికెట్ టోర్నమెంట్ ను టిడిపి సీనియర్ నాయకుల నిమ్మకాయల మోహన్, వార్డ్ ఇన్చార్జి కళాకర్, టిడిపి తెలుగు యువత నాయకులు ప్రేమ్ కుమార్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి నాయకులు కౌన్సిలర్ భాస్కర్ రెడ్డి, చిన్న రాజు,క్లస్టర్ ఇంచార్జ్ ముర్తు జవాలి, టీడీపీ లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు లాయర్ జాకీర్ హుస్సేన్, ఎస్ఎండి జలీల్,టిడిపి సీనియర్ నాయకులు నిమ్మకాయల మోహన్, తెలుగు యువత పట్టణ అధ్యక్షులు ప్రభు కుమార్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు క్రికెట్ టోర్నమెంట్ను కేక్ కట్ చేసి ప్రారంభించారు. దీంతో ఏబియం సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేత



గా గెలుపొందిన చిన్ని లాల్ టీం ను టిడిపి నాయకులు నిమ్మకాయల మోహన్, కళాకర్,సన్నీ( రాజ్ కుమార్ )కౌన్సిలర్ చిన్న రాజు పలువురు అభినందనలు తెలిపారు. టోర్నమెంట్లో విజేతగా నిలిచిన వారికి క్రిస్మస్ పర్వదినమున బహుమతులను అందజేయడం జరుగుతుందని నిర్వాహకులు ఏబీయం సంఘస్తులు తెలిపారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు సహకారం అందించిన ఎమ్మెల్యే గిత్త జయ సూర్య, టిడిపి నేత నంద్యాల పార్లమెంటు ఇంచార్జ్ మండ్రా శివానందరెడ్డికి ఏబీయం సంఘ పెద్దలు మరియు నిర్వాహకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వంశీ కుమార్, విపనగండ్ల బ్యాండ్ వెంకటేశ్వర్లు , ఆడివప్ప మరియు తెలుగు యువత నాయకులు ప్రకాశం, చిన్న వంశీ, గుండెపోగు కళ్యాణ్, చంద్రశేఖర్, ఏబీయం సంఘం యవ్వనస్తులు పాల్గొన్నారు.

## వలిమా వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గంగుల భూమా కిషోర్ రెడ్డి,



ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 24 పల్లె వెలుగు ఆళ్లగడ్డ పట్టణంలోని షాది ఖానా లో పట్టణానికి చెందిన షేక్ ముళ్ళ మహబూబ్ బాషా కుమారుని వలిమా వేడుకలలో పాల్గొన్నారు మంగళవారం జరిగిన కార్యక్రమంలో నూతన వధూవరులను ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రా రెడ్డి భూమా కిషోర్ రెడ్డి, ఆశీర్వదించారు అంతకుముందు షాది ఖానా చేరుకున్న వారికి ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో అల్లా బకాష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వం కందులను ఒక క్వింటాల్ 10 వేలుధరతో కొనాలి.

బేతంచెర్ల డిసెంబర్ 24(పల్లె వెలుగు ). బేతంచెర్ల మండలంలోని ఆర్ ఎస్ రంగాపురం,అంబాపురం గ్రామాలలో ఎపి.రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి.సుబ్బరాయుడు బేతంచెర్ల రైతు సంఘం మండల కార్యదర్శి పి.రామ్మోహన్ ఆధ్వర్యంలో,కందులు పండించిన రైతులతో మంగళవారం నాడు సమావేశం మంగళ నిర్వహించడం జరిగింది. వీరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒక క్వింటాలు కందికి,10 వేలు రూపాయలు మద్దతు ధర ప్రకటించి, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, రైతులను ఆదుకోవాలని కోరారు. దళారీలు తక్కువ ధరకు కందులను కొనుగోలు చేస్తున్నారని, ఈ దళారీల వల్ల రైతులు పూర్తిగా నష్ట పోతున్నారని, కనుక దళారీ వ్యవస్థను రద్దుచేసి ప్రభుత్వమే కందులకు వెంటనే ఒక క్వింటాల్ కందులు 10 వేలు రూపాయల గిట్టుబాటు ధరతో కొనుగోలు చేయాలన్నారు. ఈ ఖరీఫ్ సీజన్ లో వర్షాలు సకాలంలో కురువటం వల్ల,నంద్యాల జిల్లాలోని బేతంచెర్ల, డోన్, ప్యాపిలి, కొలిమి గుండ్ల, బనగానపల్లె, అవుకుతో పాటు, జిల్లా లోని మెట్




## వాజ్‌పేయి జీవితం ప్రతి ఒక్కరికి మార్గదర్శకం..

గొప్ప దేశ భక్తులలో ఆయన ఒకరని కొనియాడారు. మాత ృభూమి స్వేఛ్ఛ కోసం నిరంతరం క ృషి చేసిన మహనీయుడని పేర్కొన్నారు.

ఆయన అసాధారణ మాటతీరు దేశ భక్తుల గుండెల్లో మంటలు రగిలించగలదని, అలాగే ప్రత్యర్థుల వెన్నులో వణుకు పుట్టించలదని తెలిపారు. అటల్‌జీ అదుతేమైన వాక్చాతుర్యం గల గొప్ప రాజనీతిజ్ఞుడని పవన్ ప్రశంసించారు. ఆయన పదాలు, పద్యాలు లక్షలాది మంది హ ృదయాలను తాకాయన్నారు. చాలా మందికి సూర్తేనిచ్చాయని పేర్కొన్నారు.

పార్లమెంట్‌లో ఆయన విలక్షణమైన మాటలు తనను వ్యక్తిగతంగా రాజకీయ పార్టీని నడిపించడంలో మార్గనిర్దేశం చేశాయన్నారు. వాజ్‌పేయి దేశాన్ని ఐక్యత వైపు పరుగులు పెట్టించారని వెల్లడించారు. అటల్‌జీ భారతదేశపు ఆధునిక వాస్తుశిల్పిలలో ఒకరని, ఆయన నాయకత్వం భారతదేశ విధిని మార్చిందని పవన్ ప్రశంసించారు.

ఆయన నాయకత్వం భారతదేశ పరిస్థితులను మార్చివేశాయని స్వర? చతురుజేం నుంచి, పోఖ్రాన్ అణు పరీక్షల వరకు, సర్వశిక్షా అభియాన్ నుంచి అందరికీ విద్యను అందించే అన్నపూర? అన్న యోజన వరకు అహర్నిశలు ప్రజల కోసం శ్రమించిన గొప్ప వ్యక్తి అని తెలిపారు. ఇక హిందీలో చారిత్రాత్మక ఐక్యరాజ్యసమితి ప్రసంగం అనేది ప్రపంచ వేదికపై ఆత్మవిశ్వాసం, స్వావలంబన భారత్ గురించి ఆయన ద ృష్టిని ప్రతిబింబిస్తుందన్నారు.

అటల్‌జీ జీవితం నాయకులకు, పౌరులకు మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. వాజ్‌పేయి అమర పదాలలో "ఛోటే మన్ సే కోయ్ బడా నహీం హెూతా.. టూటే మన్ సే కోయ్ ఖడా నహీం హెూతా" ("సంకుచిత మనస్సుతో ఎవరూ గొప్పవారు కాలేరు.. విరిగిన మనస్సుతో ఎవరూ పెద్దగా నిలబడలేరు") అనే పదం చిరకాలంగా నిలిచిపోతుందని పవన్ ట్వీట్ చేశారు.

## వర్సిటీలకు వీసీల నియామకంపై దృష్టి సారించిన మంత్రి నారా లోకేశ్

గత ప్రభుత్వ హయాంలో రాజకీయ పునరావాస కేంద్రాలుగా తయారైనట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న యూనివర్సిటీలను సరస్వతీ నిలయాలుగా మార్చేందుకు కృషి చేస్తున్నామని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పలు సందరాళ్లో చెప్పారు. ఈ మేరకు అనేక కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు.

ఇందులో భాగంగా రాజకీయాలకు అతీతంగా రాష్ట్రంలోని 17 విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యావంతులను వైస్-చాన్స్ లర్లుగా నియమించేందుకు నోటిఫికేషన్లు ఇచ్చి, సెర్చి కమిటీలను ఏర్పాటు చేశారు. అంతేకాదు, సమర్థ్ యూనివర్సిటీ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను అన్ని యూనివర్సిటీల్లో అమలు చేసేలా ఆదేశాలిచ్చారు.

**ఎన్ఆర్ఐఎఫ్ ర్యాంకింగ్ మెరుగుదలకు క ృషి**

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ మెరుగుదలకు వ్యూహాత్మక ఫ్రేమ్‌వర్క్, మెంటర్‌షిప్ కమిటీలు ఏర్పాటుచేశారు. సమగ్ర పరీక్షల నిర్వహణ వ్యవస్థ ద్వారా పరీక్ష ప్రక్రియల ఆటోమేషన్ కోసం దశలవారీ ప్రణాళిక రూపొందించారు. మెరుగైన యూనివర్సిటీ మేనేజ్ మెంట్ సిస్టమ్ అమలుకోసం ఢిల్లీ యూనివర్సిటీతో ఒప్పందం కుదుర్చుకున్నారు. దీంతోపాటు ఈ-సమర్థ్ వ్యవస్థ ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో పురోగతిలో ఉంది.

రాష్ట్రంలో ప్రస్తుతం 22% కళాశాలలు న్యాక్ గుర్తింపు పొందగా, 2028 నాటికి నూరుశాతం %చీూూాజ% అక్రిడిటేషన్ సాధించేందుకు చురుకైన ప్రయత్నాలు జరుగుతున్నాయి. మూడు కొత్త కాలేజీలతో సహా 22 ప్రభుత్వ కళాశాలలకు స్వయంప్రతిపత్తి హెూదా కల్పించారు.

## రెవెన్యూ సదస్సుకు 7 వినతులు

కొత్తపల్లి: డిసెంబర్ 24 పల్లె వెలుగు మండల పరిధిలోని గోకవరం గ్రామంలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు 7 వినతులు వాచ్చాయని తహసీల్దార్ ఉమారాణి సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ఎటువంటి భూ సమస్యలు ఉన్న పరిష్కారం చూపేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో 4 భూమి కొలతల సమస్యను, 3 ఆన్లైన్ సమస్యలను పరిష్కరించాలని రైతులనుంచి వినతులు వచ్చినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సోమల సుధాకర్రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు



## అర్బన్ కాలనీ లోమంచి నీటి సమస్యపరిష్కరించాలి :సిపిఎం




ఆత్మకూరు డిసెంబర్ 24 పల్లె వెలుగు ఆత్మకూరు పట్టణంలోని అర్బన్ కాలనీ లో నెలకొన్న మంచి నీటి సమస్యను పరిష్కరించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి ఎ.రణధీర్, పట్టణ నాయకులు షైక్ ఇస్మాయిల్, భాస్కర్ లు డిమాండ్ చేశారు.

మంగళవారం అర్బన్ కాలనీ వాసులు లతో కలిసి సిపిఎం పార్టీగా ఖాళీ బిందెలతో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ అర్బన్ కాలనీ లో చెంచు కాలనీలో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంక్ నుంచి కులాయిలకు నీరు రావడం లేదన్నారు. పైపులు బ్లాక్ అయినాయని చెప్తున్నారు. దీనితో కుళాయిలకు నీళ్లు వచ్చే పైపులను రెండించులు రావాల్సిన నీరు ఇంచు వస్తున్నాయి, పూర్తిగా మూడించులు రాకపోవడంతో కాలనీ వాసులు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. అలాగే ఏదైనా విద్యుత్ అంతరాయం కలిగిందంటే ఆరోజు నీళ్లు వచ్చే పరిస్థితి లేదు ఇలా కాలనీలో ఎండాకాలం ప్రారంభం కాకముందే నీటి సమస్య ఇలా ఉంటే వేసవికాలంలో ఎలాంటి పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రజలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.అధికారులు స్పందించి నీటి సమస్య తీర్చాలని, లేకుంటే కాలనీ వాసులను సమీకరించి సిపిఎం పార్టిగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ నాయకులు శిలార్, కాలనీ ప్రజలు రాములమ్మ, సత్యమ్మ,వరలక్ష్మి, చంద్రశేఖర్ రెడ్డి, అబ్దుల్లా,నూర్,ఫక్రు భాష, రమేష్ నూర్ అహ్మద్,శేష ఫణి, అలీ తదితరులు పాల్గొన్నారు.

## ఆలమూరులో ఘనంగా జాతీయ రైతు దినోత్సవ వేడుకలు

### వేడుకల్లో పాల్గొన్న వినూత్న ఆగ్రోటెక్ ఎల్ఎల్ పి ఏజీఎం శ్రీనివాస్ రెడ్డి



సిరివెళ్ల పల్లె వెలుగు డిసెంబర్ 24. ఘనంగా జాతీయ రైతు దినోత్సవం వేడుకలు వినూత్న అగ్రోటిక్ ఎల్.ఎల్. పి ఏజీఎం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగాయి. సోమవారం నంద్యాల జిల్లా ఆలమూరు మండల కేంద్రంలో వినూత్న ఆగ్రోటెక్ ఎల్ఎల్ పి వారి ఆధ్వర్యంలో రైతు సోదరులతో కలిసి ఏజిఎమ్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందరరేగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జాతీయ రైతు దినోత్సవం డిసెంబర్ 23న దేశవ్యాప్తంగా ప్రతి ఏట నిర్వహిస్తారు అన్నారు. భారతదేశ ఐదవ ప్రధానమంత్రి భారత దేశపు రైతుల విజేతగా గుర్తింపు పొందిన చౌదరి చరణ్ సింగ్ పుట్టినరోజు సందరరేగా ఈ జాతీయ రైతు దినోత్సవం వేడుకలను జరుపుకుంటున్నామని ఈ సందరరేగా తెలిపారు. రైతు సోదరులు పంట పొలాలలో పంటలకు పిచికారి చేసే మందులు పట్ల జాగ్రత్తలు వహించాలన్నారు. పిచికారి చేసే సమయంలో రైతు సోదరులు మాస్కులు ధరించాలన్నారు. తద్వారా రైతులకు ఎలాంటి అనారోగ్య సమస్యలు సంభవించమన్నారు. రైతులు రైతు సమస్యలను అధిగమిస్తూ అధిక దిగుబడి సాధించే దిశగా రైతులకు సహకార అందించేందుకు సేంద్రియ ఎరువులు ఉపయోగపడతాయన్నారు. వినూత్న అగ్రోటెక్ ఎల్ పి వారి ఉత్పత్తులైన ఎరువులు, పిచికారి మందులు వాడితే పంటలకు అధిక దిగుబడి సాధ్యమవుతుందన్నారు.

వినూత్న ఆగ్రోటిక్ ఎల్ఎల్. పి. ఏఎస్ ఏమ్ మోహన్, మార్కెటింగ్ డెవలప్మెంట్ ఆఫీసర్ బిల్లా రాజేష్ యాదవ్,ఏస్ ఓ . మస్తాన్, తదితరులు మాట్లాడుతూ

."వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" సంస్థ రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ సి ఎం ఎస్ జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ , టర్బో కే జి ఎఫ్6, రోషిని, ఉజ్వల్ , త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, ప ృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (జెడ్33%ఎస్15%), అవనీ న్యూట్రిసోల్ కే ఎం ఎస్-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివ ృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, రైతు సోదరులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి ఉత్సవాల నిర్వహణ పై వివిధ ప్రభుత్వ శాఖలతో సమన్వయ సమావేశం.

బేతంచెర్ల డిసెంబర్ 24 పల్లె వెలుగు). బేతంచెర్ల మండలం ఆర్ ఎస్ రంగాపురం శ్రీ మద్దిలేటీ నరసింహ దేవాలయం నందు 2025 జనవరి 8 వతేది నుండి 11 వతేదివరకు వీర్వహించ బడుతున్న ముక్కోటి ఏకాదశి ఉత్సవాల ఏర్పాట్లపై మంగళవారం నాడు వివిధ శాఖలఅధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటుచేయడం జరిగింది, ఆర్ డిఓ నరసింహులు, బేతంచెర్ల సీఐ డి. వెంకటేశ్వర రావు, మరియు శ్రీ మద్దిలేటీ నరసింహ స్వామి దేవాలయ పాలక మండలి మాజీ చైర్మన్ ఉన్నం ఎల్ల నాగయ్య హాజరయ్యారు. దేవాదాయ శాఖ ముఖ్య అధికారులు, ఉపకమిషనర్ %ఒ% శ్రీ మద్దిలేటీస్వామి దేవాలయ కార్య నిర్వహణ అధికారి ఎం. రామాంజనేయులు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. హాజరైన అధికారులు ముక్కోటి ఏకాదశి ఉత్సవాలఏర్పాట్లపై పరిశీలించారు. ఆలయ సిబ్బంది, దేవాలయ అర్చక బ ృందం, పోలీసులువివిధ శాఖల అధికారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



## యాస్పిరేషనల్ బ్లాక్స్ కింద ఎంపిక చేసిన మండలాల్లో నిర్దేశించిన అభివృద్ధి లక్ష్యాలను త్వరితగతిన సాధించాలి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు, పల్లె వెలుగు ....యాస్పిరేషనల్ బ్లాక్స్ కింద ఎంపిక చేసిన మండలాల్లో నిర్దేశించిన అభివ ృద్ధి లక్ష్యాలను త్వరితగతిన సాధించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు...

మంగళవారం కలెక్టరేట్ కానారేన్స్ హాల్ లో జిల్లాలో యాస్పిరేషనల్ బ్లాక్స్ లో అభివ ృద్ధి లక్ష్యాల పురోగతి పై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో యాస్పిరేషనల్ బ్లాక్స్ కింద 471 బ్లాక్స్ ను ఎంపిక చేసిందని, అందులో జిల్లాలో మద్దికెర, హొళగుంద, చిప్పగిరి మండలాలు ఎంపికయ్యాయన్నారు.. నిర్దేశించిన సూచికల్లో సాధించిన ప్రగతి మేరకు మద్దికెర మండలం 18 వ ర్యాంక్ ను సాధించిందని, హొళగుంద మండలం 169 ర్యాంక్, చిప్పగిరి మండలం 321ర్యాంక్ లలో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు..మద్దికెర మండలం సాధించిన విధంగా మిగిలిన రెండు మండలాలు కూడా లక్ష్యాల సాధనకు క ృషిచేయాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు..

వైద్య,ఆరోగ్య శాఖ నిర్దేశించిన సూచికల్లో వంద శాతం ప్రగతిని సాధించిందని, ఈ వివరాలను ఎప్పటికప్పుడు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పోర్టల్ అప్డేట్ చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

ఐసిడిఎస్ కి సంబంధించి గరిణీ స్త్రీలకు అనుబంధ పోషకాహారం అందించడం లో సప్లిమెంటరీ న్యూట్రిషన్ లో 95 శాతం మాత్రమే పురోగతి సాధించామని, ఈ అంశంలో వంద శాతం గరిణీ స్త్రీలు అందరికీ పోషకాహారాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఐసిడిఎస్ పిడిని ఆదేశించారు.. ఐసిడిఎస్ అధికారులు సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఐసిడిఎస్ పిడిని ఆదేశించారు.. అంగన్వాడీ కేంద్రాల్లో పెండింగ్ లో ఉన్న టాయిలెట్ నిర్మాణాలను, త్రాగునీటి వసతి ఏర్పాటును డిసెంబర్ లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ని ఆదేశించారు...పెండింగ్ లో ఉన్న ఇంటింటికి కుళాయి కనెక్షన్ల ను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.. అలాగే ఓడిఎఫ్ ప్లస్ గ్రామాలుగా తీర్చిదిద్దేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు.

హౌసింగ్ కి సంబంధించి పురోగతి తక్కువగా ఉందని, ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకుని, నిర్దేశించిన లక్ష్యం మేరకు ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత మండలాల ఎంపిడిఓ లను ఆదేశించారు...

మిగిలిన నిర్దేశించిన సూచికలను 100 శాతం సాధించాయన్నారు.. సూచికల పురోగతిని పర్యవేక్షించేందుకు యాప్ ను రూపొందిస్తున్నామని, ఈ యాప్ ను వారం రోజులలోపు అందుబాటు లోకి వస్తుందని కలెక్టర్ తెలిపారు..

సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి, ఇన్చార్జి సిపిఓ భారతి, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, హౌసింగ్ పిడి చిరంజీవి, ఐసిడిఎస్ పిడి నిర్మల, డీఎంహెచ్వో డాక్టర్ భాస్కర్ రాజు, డిపిఓ భాస్కర్, యాస్పిరేషనల్ బ్లాక్స్ మండలాల అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలను తనిఖీ

### -జిల్లా కలెక్టర్ రాజకుమారి



నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 24 .పల్లె వెలుగు ):నంద్యాల జిల్లా కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తనిఖీ చేశారు. మంగళవారం సాయంత్రం నంద్యాల పట్టణం పొన్నాపురం కాలనీలో వున్న డివిజనల్ పంచాయతీ కార్యాలయం, సచివాలయం 2, అంబేద్కర్ భవన్, సాంఘిక సంక్షేమ కార్యాలయం, చంటి పిల్లల ప్రత్యేక దత్తత కేంద్రాలను పరిశీలిస్తూ సిబ్బంది, కార్యకలాపాల పనితీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు కార్యాలయాల్లోని చుట్టుపక్కల ప్రదేశాలు దురాక్రమణలకు గురికాకుండా పరిరక్షించుకోవాలన్నారు. చంటి పిల్లల ప్రత్యేక దత్తత కేంద్రాన్ని చక్కగా, పరిశుభ్రంగా ఉంచుకున్నారని కలెక్టర్ ప్రశంసించారు. చంటి పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో పాటు పిల్లలను బాగా చూసుకోవాలని సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు.

## హనుమాన్ చాలీసా పారాయణం.



పల్లె వెలుగు డిసెంబర్ 24 సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో శ్రీ లక్ష్మిచెన్నకేశవ, వీరభద్ర స్వామి ఆలయంలో ప్రతి మంగళవారం రోజు హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించడం జరుగుతుందని ఆలయ అర్చకులు శ్రీనివాసులు స్వామి, ప్రసాద్ శర్మలు తెలిపారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ హనుమాన్ చాలీసా పారాయణం చేయడం మరియు వినడం వల్ల దోషాలు మరియు భయాలు, కలవరింపులు తొలుగుతాయని జ్ఞానం పెరుగుతుందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు. తదానంతరం వచ్చినటువంటి భక్తులందరికీ స్వామివారి తీర్థప్రసాదలను అందజేయడం జరిగింది.

## ఎన్జీవోస్ కాలనీలోని శ్రీ చైతన్య స్కూల్ మూడో బ్రాంచ్ నందు ఘనంగా క్రిస్మస్ వేడుకలు



నంద్యాల జిల్లా బ్యూరో :-డిసెంబర్ 25 పల్లె వెలుగు నంద్యాల పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీలోని శ్రీ చైతన్య స్కూల్ మూడవ బ్రాంచ్ నందు ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య స్కూల్ ఆర్ ఐ ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగినది. క్రైస్తవులకు అతి ముఖ్యమైన పండుగ క్రిస్మస్ అని, పాపులను రక్షించుటకొరకు ఏసుక్రీస్తు ఈ లోకముకు వచ్చాడని బైబిల్ చెబుతున్నది అన్నారు. ప్రతి ఒక్కరూ శాంతి సమాధానం తో మెలగాలని, ప్రభు ఆజ్ఞలు పాటించాలని, హ ృదయం శుద్ధి గలవారు ధన్యులు వారు దేవుని చూచెదరని ఏసుక్రీస్తు తెలపాడని, కావున మనందరం మంచి మార్కులు నడవాలని తెలిపారు. అనంతరం చైతన్య స్కూల్ విద్యార్థులు క్రిస్మస్ పండుగ సందరరేగా పశువుల పాకను విద్యుత్ దీపాలతో అలంకరించి, ఆటపాటలతో విద్యార్థులు నిత్యం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య స్కూల్ ఏజీఎం సురేష్ , ఆర్ఐ కోటయ్య చౌదరి , ప్రిన్సిపాల్ మౌలాబీ మేడం, డీన్ షాలు, ఇంచార్జ్ లు భువనేశ్వరి, లక్ష్మి, పద్మ , ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

## దివ్య బాల యేసు చర్చి నందు సెమీ క్రిస్మస్ వేడుకలు



నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 24 . పల్లె వెలుగు గడివేముల మండలం మంచాలకట్ట గ్రామంలోని దివ్య బాల యేసు చర్చి నందు సెమీ క్రిస్మస్ శుభ సందరరేగా బిషప్ మహాగణ గోరంట్ల జ్వానేష్ మంచాలకట్ట విచారణ కు విచ్చేసి సెమీ క్రిస్మస్ పండుగకు అతిధి గా విచ్చయడం జరిగింది.సెమీ క్రిస్మస్ సందర్భంగా బిషప్ గొరంట్ల జ్వానేష్ మాట్లాడుతూ క్రిస్మస్ అంటే వెలుగు, శాంతి సమాధానంతో అందరు ఉండాలని విశ్వాసులకు సూచించారు. అలాగే ఫాదర్ జోసెఫ్ మంచాలకట్ట విచారణ విశ్వాసులకు ఒక వెలుగు లాగా గ్రామం ప్రజలను విశ్వాస, అధ్యాత్మిక అభివ ృద్ధి బాటలో నడిపిస్తూ అభివ ృద్ధికి నాంది పలికారు.మహిళలకు, చిన్న పిల్లలకు, వ ృద్దులకు, దుస్తులు పంపిణి చేశారు. కొంతమంది వ ృద్దులకు బేడీషీట్లను అందచేశారు.మహిళలకు కుట్టు మిషను నేర్పించి టకు 3 నెలలు ట్రయినింగ్ ఇచ్చి వారి

కాళ్ళమీద వారు నిలబడాలని వారికీ తొడ్పాటు ను బిషప్ చేతులమీదుగా అందచేసారు.ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో చాలా చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా బిషప్ గోరంట్ల జ్వానేష్ ,గ్రామం నాయకుడు వంగాల రమణారెడ్డి,ఫాదర్ తోట జోసెఫ్, ఫాదర్ లహ్రయ్, ఫాదర్ జోజిరెడ్డి, ఫాదర్ ప్రవీను, సిస్టర్, టీచర్ నాగన్న,గ్రామ పెద్దమనుషులు సంగస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రామాయణం జగతికి ఆదర్శం



పత్తికొండ . డిసెంబర్ 24 .పల్లె వెలుగు ): సమస్త మానవాళిని సన్మార్గంలో నడిపించడానికి, మానవత్వపు పరిమళాలు వెదజల్లే శ్రీమద్రామాయణం ఈ జాతి ఉన్నంతవరకు ఆదర్శంగానే నిలుస్తుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో పత్తికొండ పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం నందు ధార్మిక కార్యక్రమాల ప్రారంభోత్సవ సందర్భంగా వారు ప్రారంభోపన్యాసం చేశారు. తదనంతరం ప్రముఖ రంగస్థల కళాకారుడు పాయసం పెద్ద రంగారెడ్డి చేసిన సంగీత భరిత ధార్మిక ప్రవచనం భక్తులను ఎంతగానో అలరించినది. ఈ కార్యక్రమంలో శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ అమరావతి శ్రీనివాస్, విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అద్యక్షులు వీరరాజు, ఆర్ ఎస్ ఎస్ ప్రముఖ్ రామలింగయ్య, జి.వేంకటేశ్వర్లు, విష? సహస్రనామ బ ృందం అధ్యక్షులు విజయలక్ష్మి , కురువ గిడ్డయ్యతో పాటు స్థానిక భక్తులు పాల్గొన్నారు.

## బేతంచెర్ల నగర పంచాయితీ సర్వ సభ్య సమావేశం.

బేతంచెర్ల డిసెంబర్ 24 .పల్లె వెలుగు. బేతంచెర్ల పట్టణంలోని నగర పంచాయితీ కార్యాలయంలో మంగళవారం నాడు నగర పంచాయితీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం నిర్వహించడం జరిగింది.నెలకొక సారి జరిగే ఈ నగర పంచాయితీ సర్వ సభ్య సమావేశం నగర పంచాయితీ కమిషనర్ హారిప్రసాద్ ఆధ్వర్యంలో, పట్టణ స్థాయి అధికారులు, వార్డుకౌన్సిలర్లతో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యంగా గత సమావేశంలో చేసిన తీర్మానాలు, జరిగిన అభివ ృద్ధి పనులపై,అధికారులు చదివి వినిపించడం జరిగింది. నగర పంచాయితీ వార్డు కౌన్సిలర్లు, అధికారులు సమన్వయం తో పని చేసి,బేతంచెర్ల నగరాభివ ృద్ధి కొరకు,వార్డు కౌన్సిలర్ సభ్యులు, అధికారులు సమిష్టిగా క ృషి చేయాలని చైర్మన్ చలం రెడ్డి ఈ సర్వ సభ్య సమావేశానికి హాజరైన వారందరికీ తెలిపారు.ఈ కార్యక్రమంలోవార్డు కౌన్సిలర్లు పి.ఆదిలక్ష్మమ్మ, నంద్యాల కుమారి ఇబ్రహీం,కోట్ల మధు,రామ్ మోహన్, రామాంజనేయులు,నాగ వెంకటేశ్వర్లు, హుసేన్ బీ, శకుంతలమ్మ, ఫర్వీన్,నాగ జ్యోతి,సుశీలమ్మ, చింత నాగిరెడ్డి, ముబీనా, మహేశ్వరమ్మ,కోఅప్షన్ సభ్యుడు వై. ఎల్లయ్య నగర పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వాన్ని మెడలు వంచి పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించేందుకు పోరుబాట

## -ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా మున్సిపల్ చైర్ పర్సన్ మా బన్నీసా

**నంద్యాల బ్యూరో. డిసెంబర్ 24 . పల్లె వెలుగు** ):కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఆరు నెలల కాలంలోనే ప్రజలపై విద్యుత్ భారాన్ని మోపిందని పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించేందుకు ప్రభుత్వాన్ని మెడలు వంచేందుకు వైఎస్ఆర్సిపి చేపడుతున్న పోరు బాటలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు విద్యుత్ వినియోగదారులు ప్రజలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ ఇస్సాక్ బాష, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా, వై ఎస్ ఆర్ సి పి నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి నివాసంలో వైఎస్ఆర్సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ప్రజలపై విద్యుత్ చార్జీల అదనపు భారాన్ని మోపుతున్న కూటమి ప్రభుత్వ వైఖరికి నిరసనగా, డిసెంబర్ 27వ తేదీన పార్టీ శ్రేణులు, ప్రజలతో సంయుక్తంగా ర్యాలీగా వెళ్లి విద్యుత్ శాఖ కార్యాలయం లో ఆ శాఖ అధికారులకు వినతిపత్రం సమర్పిం సమర్పించే కార్యక్రమంలో భాగంగా నేడు ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా మున్సిపల్ చైర్ పర్సన్ మా బున్నీ సా, వైఎస్ఆర్ పార్టీ నాయకుల సమక్షంలో కరెంటు చార్జీల బాదుడుపై వైయస్సార్సీపి అనే పోస్టర్ ను ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందరరేగా ఎమ్మెల్సీ విశాఖ భాషా మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఆరు నెలల కాలంలో రెండుసార్లు విద్యుత్ చార్జీలను పెంచి విద్యుత్ వినియోగదారులపై పెను భారాన్ని మోపారన్నారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం కంటే టిడిపి కూటమి ప్రభుత్వం మరింత మేళ్లను చేస్తుందన్న నమ్మకంతో ప్రజలు కూటమి ప్రభుత్వానికి అధికారాన్ని కట్టబెట్టారని, అయితే ప్రజల యొక్క నమ్మకాన్ని కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు వమ్ముచేసి దగా చేశారని విమర్శించారు. కూటమి నాయకులు కల్లబొల్లి మాటలతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేస్తూ రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని, అబద్దాలతో అధికారంలో ఉండి ప్రజలపై విద్యుత్ భారాన్ని మోపారని పేర్కొన్నారు. వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోఉన్నా ..లేకున్నా..ప్రజలతో...ప్రజల కోసం ఉండే నాయకుడని, జననేత జగనన్న నాయకత్వంలో తామంతా నడుస్తున్నామని తెలిపారు. వైఎస్ఆర్సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 27వ తేదీ అన్ని విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ విద్యుత్ శాఖ కార్యాలయాల వద్ద అధికారులకు వినతి పత్రాన్ని సమర్పించే కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. ఈ పోరు బాటలో పెద్ద సంఖ్యలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విద్యుత్ వినియోగదారులు, ప్రజానీకం హాజరై కూటమి ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేయాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ విజయ శేఖర్ రెడ్డి, దేశం సుధాకర్ రెడ్డి, దాల్మిల్ అమీర్ ,శశికళ రెడ్డి, కౌన్సిలర్స్ విజయభాస్కర్ మేస చంద్రశేఖర్, ఆరిఫ్ నాయక్ ,చంద్రశేఖర్ రెడ్డి, వార్డు వైసిపి నాయకులు లక్ష్మీనారాయణ ,కిరణ్ కుమార్ ,జాకీర్ హుస్సేన్, సాయిరాం రెడ్డి టీవి రమణ పున్న శేషయ్య ,ఎద్దు రవి, శంకర్ నాయక్ ,ఖాసిం, టైలర్ శివ, చింతా శ్రీనివాసులు, రామచంద్రుడు, కాల్వ నాగరాజు ,సోమశేఖర్ రెడ్డి, జలీల్ ,పైలెట్ ,క్రైప గోపాల్ రెడ్డి, శ్రీరాములు, సుబ్బరాయుడు, పాల్గొన్నారు.



# ఎస్బిఐ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాలకు ప్రీస్కూల్ మెటీరియల్ వితరణ




**నంద్యాల రూరల్ డిసెంబర్ 24 పల్లె వెలుగు** నంద్యాల టౌన్ సెంటర్లో వి సీ. కాలనీ 2,3,నీ వర్తి నగర్ అంగన్వాడీ కేంద్రాలలో ఎస్ బి ఐపాన్ ఇండియ సీ ఎస్ ఆర్ యాక్టివిటీస్ అప్గ్రేడిన్ అంగన్వాడి సెంటసర్స్
అమరవతి సర్కిల్ ఏపీ
ఇంపుల్మెంటెడ్ బైమిత్ర హెూలిస్టిక్
హెల్త్ సొసైటీల చైర్మన్ లక్ష్మి
సి డీ పీ ఓ ఆధ్వర్యంలో జరిగినది .ఒక లక్ష రూపాయల విలువగల
ప్రీస్కూలు మెటీరియల్ ఇవ్వడం జరిగింది
వాటర్ ఫిల్టర్, రైస్ కుక్కర్
టెలివైసన్. ప్లేట్లు, గ్లాస్ లో
జారు సీసాలు, బాస్కెట్ బాల్, బుక్స్, పలకలు, స్కూల్ బ్యాగ్ లు, చాపలు, రాక్ ఇంకా చాలా ఎక్కువ వస్తువులు అందజేశారు.తల్లులకు సమావేశం నిర్వహించి అవగాహన కల్పించడం అయినది సూపర్వైజర్ నజీరా సుజాత మహిళా పోలీస్ అంగన్వాడి టీచర్లు అంగన్వాడీ హెల్పర్లు పాల్గొనడం అయినది.

# గ్రామాల అభివృద్ధికి ఎన్డీయే కూటమి కట్టుబడి ఉంది..

## ఎం.పి బస్తిపాటి నాగరాజు



**కర్నూలు పల్లె వెలుగు** .గ్రామాల అభివ ృద్ధికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్నారు.. కర్నూలు రూరల్ మండలంలో ని పంచలింగాల గ్రామంలో పర్యటించిన ఎం.పి.. రోడ్లు, మురికి కాలువలను పరిశీలించారు.. ఈ సందరరేగా గ్రామంలోని పలు సమస్యలను గ్రామస్తులు ఎం.పి ద ృష్టికి తీసుకొచ్చారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం పంచాయతీ నిధులను దారి మళ్ళించడం తో గ్రామాలు అభివ ృద్ధి కి నోచుకోలేదని ఆరోపించారు.. ఎన్డీయే కూటమి ప్రభుతం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల అభివ ృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివ ృద్ధి పరుస్తున్నామని ఎం.పి నాగరాజు పేర్కొన్నారు... ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు క ృష? యాదవ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు...

# కర్నూలు జిల్లాకు దక్కిన మాదాసికురువ, మాదారి కురువ రాష్ట్ర అధ్యక్ష పదవి గర్వకారణం.

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాదాసి కురువ మాదారి కురువ అనే విభాగం వైసిపి పార్టీలో ఏర్పాటు చేసి రాష్ట్ర అధ్యక్ష పదవి కర్నూలు జిల్లాకు చెందిన గడ్డం రామక ృష? కు ఇవ్వడం గర్వకారణమని కురువ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు పాపారాయుడు సంతోషం వ్యక్తం చేశారు. మంగళవారం నాడు కురవ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు పాపారాయుడు మాదాసి కురువ మాదారి కురువ విభాగం రాష్ట్ర అధ్యక్షునిగా జిల్లాకు చెందిన నిజాన్ని నిరరేయంగా మాట్లాడే గడ్డం రామక ృష?ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా ఈ విభాగానికి వైసిపి రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన రామక ృష? మాట్లాడుతూ కురువ కులస్తులను గుర్తించి వైసిపి పార్టీలో మాదాసి కురువ మదారి కురువ అనే విభాగాన్ని ఏర్పాటు చేసి ఆ విభాగానికి రాష్ట్ర అధ్యక్షునిగా తనను ఎన్నిక చేసినందుకు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ ఈ విషయం హర్షించ వలసిన విషయమన్నారు. కురువ కులస్తులను మాదాసి కురువ మదారి కురువలుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ సవరణ లో కూడా ఉందని ఆయన అన్నారు. సుమారు 70 సంవత్సరాల కాలం నాటి నుంచి కూడా ఏ రాజకీయ పార్టీ మాదాసి కురువ మదారి కురువలను గుర్తించలేదని గత ప్రభుత్వంలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి మాదాసి కురువ మదారి కురువలను గుర్తించి వైసిపి పార్టీలో మదారి కురువ మాదాసి కురువ అనే విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ విభాగాన్ని మాజీ సీఎం ఏర్పాటు చేయడమే కాకుండా కురువ కులస్తులకు మాదాసి కురువ మదారి కురువ కుల ద ృవీకరణ పత్రాలను కూడా ఇవ్వాలని గత ప్రభుత్వం లోనే కురువ కులస్తులకు జీవో నెంబర్ 53ను ప్రవేశపెట్టి అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. అధికారుల నిర్లక్ష్యం రాజకీయ నాయకుల అభద్రత కారణంగానో కురువ కులస్తులకు మాదాసి కురువ మదారి కురువ కుల ద ృవీకరణ పత్రాలు దక్కలేదన్నారు. కురువ కులస్తుల పుట్టుకతోనే కురువ అనే పదం వచ్చిందని నేడు కురువ అనే పదం అధికారుల రికార్డులలో లేకుండా పోయిందని ఆయన అన్నారు. కురువ కులస్తులు అనాదిగా గొర్రెలు మేకలు జనసంచారం లేని అడవి మ ృగాలు సంచరించే కొండలలో మేపుకొని జీవనం కొనసాగించేవారన్నారు. అటువంటి పరిస్థితులలో ఉన్న కురువ కులస్తులను మాదాసి కురువ మాదారి కురువగా గుర్తించే వరకు తాను ఈ విభాగానికి అధ్యక్ష స్థానంలో ఉన్నంతవరకు ఛాయా శక్తుల పోరాటం చేసి కురువలకు న్యాయం జరిగేలా ఎల్లవేళలా క ృషి చేస్తానని ఆయన అన్నారు.



# రామకృష్ణ డిగ్రీ కళాశాల ఎన్. సి. సి. క్యాడేట్స్ కు అభినందన సభ

## -దివ్యాంగుల దినోత్సవం రోజు ఎన్.సి.సి.విద్యార్థుల సేవలు విశిష్టమైనవి




**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 24 . పల్లె వెలుగు** :నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రామక ృష? డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో, ఈనెల టౌన్ హాల్ లో నిర్వహించిన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం రోజు దివ్యాంగులకు విశిష్ట సేవలందించిన రామక ృష? డిగ్రీ కళాశాల ఎన్.సి.సి క్యాడేట్స్ ను అభినందించి బహుమతులు అందజేశారు.నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ జి. రవిక ృష? అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రామక ృష? విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ జి. రామక ృషా?రెడ్డి,ప్రముఖ న్యాయవాది,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వెదుర్ల రామచంద్రరావు,రోటరీ మాజీ గవర్నర్ కందుకూరి శ్రీరామ్మూర్తి, ప్రముఖ వైద్యులు డాక్టర్ విజయబాబు, సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు మహేశ్వర్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందరరేగా డాక్టర్ రవి క ృష? మాట్లాడుతూ దాతల సహకారంతో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం రోజున ప్రతి ఏటా భారీ సేవా కార్యక్రమాలను చేస్తున్నామని అయితే వాటిని ఆరోజు దివ్యాంగులకు అందించడంలో, అదేవిధంగా దివ్యాంగులకు ఆ కార్యక్రమంలో విశిష్ట సేవలు అందించిన రామక ృష? డిగ్రీ కళాశాల ఎన్.సి.సి. క్యాడేట్స్ సేవలు ప్రశంసనీయమని అన్నారు.డాక్టర్ రామక ృషా?రెడ్డి,వెదుర్ల రామచంద్రరావు,కందుకూరి శ్రీరామమూర్తి ఈ సందరరేగా మాట్లాడుతూ ప్రతి ఏటా దివ్యాంగులకు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ సేవా కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా దివ్యాంగులకు నిరంతరం తమ కార్యాలయం ద్వారా సహకరిస్తున్న దివ్యాంగుల సంక్షేమ సంఘం సేవలు మరువ లేమన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయబాబు,లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు మహేశ్వరరెడ్డి ,లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్, కార్యదర్శి శిరిగిరి రమేష్, ఉపాధ్యక్షులు సోమేశుల నాగరాజు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



# జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం: చీఫ్ బ్యూరో డిసెంబర్ 24 పల్లె వెలుగు** క్రిస్మస్ పండుగని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

త్యాగం, ప్రేమ, కరుణ గొప్పతనాన్ని ఏసుక్రీస్తు తన బోధనలు ద్వారా విశ్వ మానవాళికి తెలియచేసారన్నారు. క్రీస్తు అనుసరించిన మార్గం ఎంతో ఆదర్శమన్నారు. యేసుక్రీస్తు ప్రపంచ సర్వమత శాంతి స్థాపన కొరకు పుట్టిన మహనీయుడు, గొప్ప శాంతి దూతన్నారు. శత్రువులను సైతం క్షమించమని చెప్పిన కరుణామూర్తి యేసు క్రీస్తు అని తెలిపారు. ఆయన చూపిన శాంతి మార్గంలో పయనించేలా ప్రతి ఒక్కరూ క ృషి చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు.

పశ్చిమగోదావరి జిల్లాలోని క్రైస్తవ సోదర సోదరీమణులు అందరూ క్రిస్మస్ వేడుకలను ఘనంగా, ఆనందోత్సాహల మధ్య జరుపుకోవాలని ఈ సందరరేగా ఆమె కోరారు.



# లీజుదారులపై ఫిర్యాదులు పునరావృతం కాకూడదు

**కర్నూలు పల్లె వెలుగు**..నగరపాలక సంస్థకు చెందిన ఆస్తులను వివిధ రూపాల్లో లీజుకు దక్కించుకున్న నిర్వాహకులు, వాటిపై ఎటువంటి ఫిర్యాదులు లేకుండా, నిబంధనల మేరకు సక్రమంగా నడుచుకోవాలని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క్రిష? లీజుదారులకు సూచించారు. మంగళవారం గుత్తి పెట్రోల్ బంక్ సమీపంలోని పార్కింగ్ స్థలం, బిర్లా కాంపౌండ్‌లోని వెండర్ జోన్‌తో పాటు కొత్త వి.యల్.టి., ఇంటి పన్నులకు సంబంధించి పలు ధరకాస్తు స్థలాలను అదనపు కమిషనర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ నగరపాలక ఆస్తులను లీజుకు తీసుకున్న తర్వాత నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే, లీజుదారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. బిర్లా కాంపౌండ్‌లో వెండర్ జోన్ పనులు పూర్తి కావొచ్చాయని, త్వరలో కేటాయింపు ప్రక్రియ చేపడతామని పేర్కొన్నారు. వియల్‌టి, ఆస్తి పన్ను విధించేటప్పుడు స్థలం, సంబంధిత పత్రాలను రెవెన్యూ ఇంస్పెక్టర్లు, క్షుణ?ంగా పరిశీలించాలని, తమ పరిధిలో ఉన్న స్థలాల సర్వే నెంబర్లపై పూర్తి అవగాహనతో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఓ జునీద్, ఆర్ఐలు, తిప్పన్న, భార్గవ్, ప్రత్యేక అధికారి రాజు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర మంత్రి పర్యటన వాయిదా..!

## డీఆర్వో విశ్వేశ్వర నాయుడు

**కడప చీఫ్ బ్యూరో, డిసెంబర్ 24 : పల్లె వెలుగు**.. కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎర్త్ సైన్సెస్ (మినిస్టర్ ఆఫ్ స్టేట్) శాఖా మంత్రి వర్యులు డా. జితేంద్ర సింగ్ .. ఈ నెల 25 (బుధవారం) నుండి 27(శుక్రవారం) వరకు జిల్లాలో జరగవలసిన పర్యటన అనివార్య కారణాల వల్ల వాయిదా పడిందని డీఆర్వో విశ్వేశ్వర నాయుడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# చంద్రబాబుతోనే రైతన్నలకు మేలు



## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి

**తాడేపల్లి చీఫ్ బ్యూరో డిసెంబర్ 24 పల్లె వెలుగు** సీఎం చంద్రబాబు పాలనలో రైతన్నలకు మేలు జరుగుతోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖమంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. రాష్ట్ర వ్యవసాయ మిషన్ చైర్మన్ మర్రిరెడ్డి శ్రీనివాసుల రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. తాడేపల్లిలో ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడన్నారు. వ్యవసాయాన్ని, రైతులను గాలికొదిలేశాడన్నారు. వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించాడన్నారు. అధిక విద్యుత్ ఛార్జీలు భారంతో వ్యవసాయ పెట్టుబడులు భారీగా పెరిగిపోయాయన్నారు. వ్యవసాయం గిట్టుబాటు కాకపోవడంతో జగన్ పాలనలో ఎందరో రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. సీఎం చంద్రబాబు అధికారంలోకి రాగానే వ్యవసాయానికి మోటార్లు బిగించే కార్యక్రమాన్ని అడ్డుకున్నారన్నారు. జగన్ రెడ్డి తీసుకొచ్చిన చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్టును రద్దుశారని మంత్రి తెలిపారు. రైతులకు మేలు కలిగేలా పొలం పిలుస్తోంది కార్యక్రమాన్నిచేపట్టారన్నారు. వ్యవసాయంలో సాంకేతికతకు ప్రాధాన్యమిస్తూ, డ్రోన్ వినియోగంపై రైతులకు శిక్షణ ఇస్తున్నామన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశామన్నారు. వ్యవసాయ ఖర్చులు తగ్గించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇందులో భాగంగా సౌర విద్యుత్ వినియోగం పెరిగేలా రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రకృతి సేద్యానికి పెద్ద పీట వేస్తున్నామన్నారు.

**కష్టపడిన వారికే అందలం**

గడిచిన 5 ఏళ్ల వైసీపీ ప్రభుత్వం రైతు సమస్యలపై మర్రి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి అలుపెరగని పోరాటం చేశారని మంత్రి సవిత కొనియాడారు. జిల్లాల్లో పర్యటించి రైతుల పడుతున్న కష్టాలపై జగన్ ప్రభుత్వాన్ని నిలదీశారన్నారు. పార్టీలో కష్టపడేవారికి చంద్రబాబు, లోకేశ్ ఎప్పుడు ప్రాధాన్యం



ఇస్తుంటారని మంత్రి వెల్లడించారు. ఇందులో భాగంగా రైతు సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన శ్రీనివాస రెడ్డికి చంద్రబాబు ప్రభుత్వం గురుతర బాధ్యతలు అప్పగించిందంటూ ఆయన మంత్రి సవిత శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, యార్లగడ్డ వెంకట్రావు, టీడీపీ నాయకులు వర్ల రామయ్య, పీతల సుజాత తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ బీసీల పక్షపాతి

**ఎస్సీలు, మహిళల పక్షపాతి కూడా..**

**ముస్లింల పక్షపాతి**

**పీడిత జనం ప్రయోజనాల కోసమే నిలబడ్డారు**

**అలాంటి అంబేద్కర్‌పై వ్యాఖ్యలు సరికాదు**

**కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలి**

**బీఎస్పీ ఏపీ కోఆర్డినేటర్ డా. జె. పూర?చంద్ర రావు**

**కర్నూలు అంబేద్కర్ విగ్రహం వద్ద పార్టీ ఆధ్వర్యంలో నిరసన**

**కర్నూలు పల్లె వెలుగు** ...అంబేద్కర్ కేవలం ఎస్సీల గురించి మాత్రమే మాట్లాడలేదని.. ఆయన బీసీల పక్షపాతి కూడానని బీఎస్పీ ఆంధ్రప్రదేశ్ సమన్వయకర్త, మాజీ డీజీపీ డాక్టర్ జె.పూర?చంద్రరావు అన్నారు. సాక్షాత్తు పార్లమెంటులో అంబేద్కర్ గురించి కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా కర్నూలు బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీఎస్పీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో ఐక్యతను, సోదరభావాన్ని సర్వనాశనం చేసిన బీజేపీ పాలనలో.. అంబేద్కర్ లాంటి యుగపురుషులను గౌరవిస్తారని అనుకోవడం మన పొరపాటేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు.

"పార్లమెంటులో అమిత్ షా అంబేద్కర్ పేరు పలుకుతూ హేళనగా చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటు. దీనికి ఇప్పటివరకు అమిత్ షా గానీ, బీజేపీ గానీ క్షమాపణలు చెప్పకపోగా, పశ్చాత్తాపం వ్యక్తం చేయకపోగా.. పైపెచ్చు అహంభావంతో వ్యవహరిస్తున్నారు. మా అధినేత్రి బెహెన్ జీ మాయావతి పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ఇవాళ ధర్నా, నిరసన కార్యక్రమాలు నిర్వహించాము. అంబేద్కర్ పట్ల ఉన్న ద్వేషాన్ని, నిలువెల్లా నిండి ఉన్న ఉక్రోషాన్ని బీజేపీ మరోసారి నిరూపించుకుంది. గతంలో కాంగ్రెస్ కూడా ఇదే ఈర్ష్యాభావంతో అంబేద్కర్ ని అవమానించింది. వీరందరికీ అర్థంకాని విషయం ఏమిటంటే, అంబేద్కర్ పదం ఫ్యాషన్ కాదు, అది దేశానికి ఒక ప్యాషన్.

నిజానికి అంబేద్కర్ అనే వ్యక్తి కేవలం ఎస్సీల గురించి మాత్రమే కాదు.. పీడిత వర్గాలందరి గురించి ఎంతగానో తపనపడ్డారు. ఆయన బీసీల పక్షపాతి, ఎస్సీల పక్షపాతి, మహిళల పక్షపాతి. చట్టసభల్లో బీసీలకు, మహిళలకు రిజర్వేషన్లు ఉండాలని ఆయన చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో రెండు ప్రధాన కులాలకు చెందిన నాయకులు ఎంతగా అణచివేస్తున్నా కూడా.. ఆయన ఇచ్చిన బలం ఉండడం వల్లనే ఎస్సీలు, బీసీలు, ముస్లింలు.. ఇలాంటివారంతా ఇప్పటికీ ధైర్యంగా నిలబడగలుగుతున్నారు. దేశంలో ప్రఛన్నయుద్ధం పరిస్థితి రాకపోవడానికి, కులతత్వ పార్టీల కుటిలత్వానికి బడుగువర్గాలు మరింత బలవ్వకుండా ఉన్నారంటే అందుకు కారణం అంబేద్కర్ మాత్రమే.

అటువంటి అంబేద్కర్ గురించి హేళనగా మాట్లాడిన అమిత్ షా వెంటనే తన కేంద్ర మంత్రిపదవికి రాజీనామా చేసి, బేషరతుగా క్షమాపణలు చెప్పాలి. ఫాసిజాన్ని పెంచి పోషిస్తూ దేశాన్ని ఇద్దరు ముగ్గురు బడా వ్యాపారవేత్తల చేతుల్లో పెడుతున్న బీజేపీకి అసలు రాజ్యాంగం అంటేనే గౌరవం లేదు. అణగారిన కులాలకు దేవుడైన, రాజ్యాంగ శిల్పి అయిన అంబేద్కర్ పట్ల వీరికి ఎప్పుడూ చులకన భావమే ఉంటుంది.

ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో, ప్రతిపక్షంలో ఉన్న పార్టీలు కూడా బీజేపీ అడుగులకు మడుగులొత్తుతూ ఒక్క మాట మాట్లాడకపోవడం సిగ్గుచేటు. వెన్నెముక లేని, ఆత్మాభిమానం లేని ఈ టీడీపీ వైసీపీ పార్టీలు మనకు కావాలా? యడవల్లిలో దళిత భూములను దోచుకుంటూ ఉంటే, విశాఖ ఉక్కును అమ్మేసి




ఉత్తరాంధ్ర బడుగులను రోడ్డుకీడుస్తూ ఉంటే, డ్రోన్లు, డీప్ టెక్ అంటూ పనికిరాని ముచ్చట్లు చెపుతున్న ఈ ప్రభుత్వాలు మనకు కావాలా? రాష్ట్ర జనాభాలో 80 శాతానికి పైగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు రాజ్యాంగ ప్రాతినిధ్యం కల్పించలేని ఈ సర్కారా అంబేద్కర్ పేరు ఉచ్చరిస్తున్నది? వీరికి అసలు అర్హత ఉందా? అంబేద్కర్ చెప్పినట్టు రాజకీయ ప్రాతినిధ్యం లేని వర్గాలు మనుగడ కోల్పోతాయి. మరి నేడు అంబేద్కర్ సూత్రాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న ఈ ప్రభత్వాలు, కులగణన చేయకుండా అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్నితుంగలో తొక్కుతున్నాయి.రాయలసీమలో నెల్లూరుతో కలుపుకొంటే 63 అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. వీటిలో 27 మంది రెడ్డి ఎమ్మెల్యేలున్నారు. గత ప్రభుత్వంలో జగన్ హయాంలో 40 మంది ఉండేవారు. అంతకుముందు టీడీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు కూడా 25 మంది రెడ్డి ఎమ్మెల్యేలు ఉండేవారు. అందుకే దీన్ని రాయలసీమ అనేకంటే రెడ్ల సీమ అనడం నయం. ఇక్కడే దారిద్ర్యం, నిరుద్యోగం ఎక్కువ ఉన్నాయి. మరి వీళ్లంతా ఏం చేస్తున్నారు?అంబేద్కర్ ఒక రాజకీయ వ్యక్తి కాదు, ఒక ఎస్సీ వర్గాల కోసం పుట్టినవాడు కాదు, ఎప్పుడూ దేశభవితను, బాగును నిష్పాక్షికంగా, సరైన ద ృక్పథంతో కాంక్షించిన దార్శనికుడు. అలాంటి అంబేద్కర్‌ను అవమానిస్తూ ఉంటే మేం చూస్తూ ఊరుకోము, అమిత్ షా క్షమాపణ చెప్పేవరకు, తన మంత్రిపదవికి రాజీనామా చేసేవరకు పోరాడుతూనే ఉంటాము" అని మాజీ డీజీపీ డాక్టర్ జె.పూర?చంద్రరావు స్పష్టం చేశారు. బీఎస్పీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి అన్ని నియోజకవర్గాల నుంచి కార్యకర్తలు, మద్దతుదారులు పెద్దఎత్తున వచ్చి నిరసన తెలిపారు.

# ఏసుక్రీస్తు ప్రేమా, దయా, శాంత గుణాలకు మార్గదర్శకులు..

## కరుణ, త్యాగానికి ప్రతీక క్రిస్మస్..

## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..



**ఏలూరు చీఫ్ బ్యూరో,డిశంబరు, 24: పల్లె వెలుగు** క్రిస్మస్ పండుగని పురస్కరించుకుని జిల్లాలోని క్రైస్తవ సోదర, సోదరీమణులందరికీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి క్రిస్మస్ హ ృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

బైబిల్ పేర్కొన్న ప్రేమ, క్షమగుణం, దయాతత్వం, శాంతితత్వం ప్రతిఒక్కరూ కలిగివుండాలన్నారు. నిస్సహాయులపై కరుణ చూపాలని శతాబ్దాల క్రితమే క్రీస్తు ప్రబోధించారని ఆమె గుర్తుచేశారు. క్రైస్తవసోదర,సోదరీమణులందరూ క్రిస్మస్ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# మొక్కలు నాటి ప్రకృతితో మమేకమవుదాం

## రాష్ట్ర బీసీ శాఖ మంత్రి సవిత



**విజయవాడ చీఫ్ బ్యూరో డిసెంబర్ 24 పల్లె వెలుగు** చెట్లు పెంచుతూ, సేంద్రీయ వ్యవసాయం సాగు చేస్తూ ప్రక ృతితో మమేకమవుదామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామంత్రి ఎస్.సవిత పిలుపునిచ్చారు. చెట్ల పెంపకంతోనే ఆరోగ్యంతో కూడిన ఆయువు లభిస్తుందని వెల్లడించారు. నగరంలోని మొగల్రాజపురంలో ఈ నెల 21 నుంచి ప్రారంభమైన ఏపీ ఫ్లవర్ షో ను మంత్రి సవిత మంగళవారం సందర్శించారు. ఫ్లవర్ షో ఏర్పాటు చేసిన 70 స్టాళ్లను మంత్రి తిలకించారు. ప్రతి స్టాల్ దగ్గరకెళ్లి మొక్కలు, వాటి రకాలను అడిగి తెలుసుకున్నారు. సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తుల స్టాళ్లను కూడా మంత్రి సందర్శించి, కొనుగోలు చేశారు. ఏయే ప్రాంతాల నుంచి వచ్చారు...అమ్మకాలు ఏ మేర జరుగుతున్నాయా..? అని స్టాళ్ల యజమానులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందరరేగా మంత్రి పలు మొక్కలు, సేంద్రీయ ఆహార ఉత్పత్తులను కొనుగోలు చేశారు. అనంతరం తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత మాట్లాడారు. మొక్కలు కంటికి ఎంతో ఆహ్లాదాన్ని కలిగిస్తున్నాయన్నారు. విజయవాడలో వరుసగా అయిదు పర్యాయాలు ఫ్లవర్ షోలు ఏర్పాటు చేసిన నిర్వాహకుడు గరిమెళ్ల జానకీరామ్ ను అభినందించారు. ప్రస్తుతం పెరుగుతున్న కాలుష్యం నేపథ్యంలో మొక్కలు పెంపకం ఎంతో అవసరమన్నారు. రోజు రోజుకూ పెరుగుతున్న గ్లోబల్ వార్మింగ్ తో ఉషో?గ్రతలు భూమి వేడెక్కుతోందని ఆందోళన వ్యక్తంచేశారు. గత వేసవిలో నమోదైన ఉషో?గ్రతలే ఇందుకు నిదర్శనమన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. పచ్చని చెట్లతోనే పచ్చని జీవితాలు సాధ్యమవుతాయన్నారు. పురుగుల మందులు, ఎరువుల స్థానంలో సేంద్రీయ వ్యవసాయానికి ప్రాధాన్యమివ్వాలన్నారు. సేంద్రీయ ఉత్పత్తులను ఆహారంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యవంతమైన జీవనం లభిస్తుందన్నారు. వివిధ రకాల మొక్కల స్టాళ్లను గుంటూరు, భీమవరం, కాకినాడ, బాపట్ల, కడియంతో పాటు తమిళనాడు, తెలంగాణా, కర్నాటక, మహారాష్ట్రకు చెందిన వారు కూడా ఏర్పాటు చేశారన్నారు. నగర వాసులు ఫ్లవర్ షోను సందర్శించి మొక్కలు, సేంద్రీయ ఉత్పత్తులు కొనుగోలు చేయాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. అంతకుముందు ఫ్లవర్ షో సందర్శనకు వచ్చిన మంత్రి సవితకు నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు





# జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు, పల్లె వెలుగు** ......జిల్లాలో ఉన్న క్రైస్తవ సోదర సోదరీమణులు ఆనందోత్సాహాలతో క్రిస్మస్ పండుగని జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా జిల్లా ప్రజలకు ఒక ప్రకటనలో క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

"ఏసుక్రీస్తు" ప్రపంచ సర్వమత శాంతి స్థాపన కొరకు పుట్టిన మహనీయుడు, గొప్ప శాంతి దూత అని కలెక్టర్ పేర్కొన్నారు. క్రిస్మస్ పండుగ శుభ సందరరేగా అందరికీ శాంతి, సౌభాగ్యాలు చేకూరాలని ఆయన ఆకాంక్షించారు. క్రిస్మస్ వేడుకలు ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషాన్ని నింపాలని, ఇంటింటా అనంద కాంతులు వెల్లివిరియాలని, అన్ని రంగాల్లో జిల్లా మరింత ప్రగతి సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.. శత్రువులను మిత్రులుగా మార్చి, వారు శాంతి మార్గంలో పయనించేలా ప్రేమను చూపారని, వారి మార్గం అందరికీ ఆదర్శనీయమని, ఆయన చూపిన శాంతి మార్గంలో పయనించాలని కలెక్టర్ కోరారు..

# వినియోగదారుల రక్షణ మండల అధ్యక్షులు విజయకి కృషికి గుర్తింపు

**ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 24 పల్లె వెలుగు** జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం నాడు నంద్యాల కలెక్టర్ కార్యాలయం లో జరిగిన వినియోగదారుల దినోత్సవ సందర్భంగా జరిగిన కార్యక్రమం లో భాగంగా నంద్యాల జాయింట్ కలెక్టర్ విషు? చరణ్ నుండి జ్ఞాపిక అందుకుంటున్న ఆళ్లగడ్డ వినియోగదారుల రక్చన మండలి అధ్యక్షులు విజయ్ ఈ సందరరేగా పలువురు విజయ్ ని అభినందించారు



# వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసమే రూపొందించిన చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి



జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య

కర్నూలు పల్లె వెలుగు.....వినియోగదారులు వారికి ఉన్న హక్కుల పొందడంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న అందుకు రూపొందించిన చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య పేర్కొన్నారు.

మంగళవారం సిల్వర్ జూబ్లీ కళాశాల ఆడిటోరియంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 1986వ సంవత్సరంలో మొదటగా వినియోగదారుల పరిరక్షణ చట్టాన్ని రూపొందించడం జరిగిందన్నారు. అందుకు అప్పటి నుండి ఇప్పటి వరకు ప్రతి సంవత్సరం డిసెంబరు 24వ తేదీన జాతీయ వినియోగదారుల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ఈ చట్టంలో వివిధ రకాల సవరణలు చేయడం జరిగిందని తద్వారా ఆన్లైన్ మాధ్యమంలో కొనుగోలు చేసిన వస్తువులు కూడా ఈ చట్టం పరిధిలోకి వస్తాయన్నారు. వినియోగదారులు రోజు వారి దినచర్యలో భాగంగా నిత్యావసర వస్తువులు కొనుగోలు చేసే సమయంలో నాసిరకం, ఎక్స్పైరీ లేని మందులు కొనుక్కోకుండా జాగ్రత్తలు పాటిస్తూ ఎంఆర్పి ధరలకే కొనుగోలు చేయాలన్నారు. రోడ్ల మీద చేసే విక్రయించే ఆకర్షణీయమైన తినుబండారాలను తినడం వల్ల అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉంటుందని అలాంటి వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. కళాశాల ఆవరణంలో వివిధ శాఖల వారు ఏర్పాటు చేసిన స్టాల్స్/ల్యాబ్స్ ను విద్యార్థులు కూడా పరిశీలించాలన్నారు. అదే విధంగా ఈ మధ్య సైబర్ నేరాల ఎక్కువ శాతం పెరిగాయని అందుకు వాటి పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఫోన్ కు వచ్చే సందేశాన్ని కొంత మందికి షేర్ చేస్తే ఐఫోన్ బహుమతిగా లాంటి సందేశాలు ఫార్వర్డ్ చెయ్యడం, తెలియని లింక్స్ క్లిక్ చేయడం, ఓటిపిలు షేర్ చేయడం వల్ల సైబర్ నేరగాళ్లకు చిక్కుకునే అవకాశం ఉంటుందన్నారు. వినియోగదారుల అవగాహన కోసం కేంద్ర ప్రభుత్వం జాగో గ్రాహ్ జాగో (వినియోగదారుడా మేలుకో) అనే స్టాండర్డ్ స్లోగన్ కూడా అమలు చేయడం జరుగుతుందన్నారు..జాగృతి యాప్ ద్వారా వినియోగదారులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అదే విధంగా డిసెంబరు 18వ తేది నుంచి డిసెంబరు 24వ తేది వరకు వినియోగ దినోత్సవ వారోత్సవాలు కూడా విజయవంతంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు.

క్లస్టర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సాయి గోపాల్ మాట్లాడుతూ ఈ తరహా వర్కషాప్స్ లు కూడా క్లస్టర్ యూనివర్సిటీలో వారి విద్యార్థుల గ్రూపుల వారీగా ఏర్పాటు చేసి వినియోదరుల కమీషన్ సభ్యుల సలహాలను కూడా తీసుకోవడం జరుగుతుందన్నారు. వినియోగదారులు ఏ వస్తువు కొన్న అందులో ఎటువంటి ఇబ్బందులు వచ్చిన ఈ చట్టాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

వినియోగదారుల సంఘం సభ్యులు నారాయణ రెడ్డి మాట్లాడుతూ వినియోగదారుల హక్కుల కమీషన్ పనితీరు విపులంగా వివరిస్తూ వినియోగదారుడు కొన్న వస్తువుల్లో కానీ, సేవల్లో కానీ ఏదైనా లోపం ఉంటే అది క్వాలిటీ, క్వాంటిటీ, ప్యూరిటీ పరంగైనా ఎలాంటి పరమైన లోపాలు ఉన్నా వినియోగదారుల హక్కుల కమీషన్ లో ఫిర్యాదు చేసే అవకాశం ఉంటుందన్నారు. ఈ వినియోగదారుల కమీషన్ లో జ్యుడీషియల్ పదవిలో పదవీ విరమణ పొందిన వారు ఉంటారన్నారు. జిల్లా కమీషన్ లో 50 లక్షల వరకు కేసు వేసుకోవచ్చు అని, 50 లక్షల నుంచి కోటి రూపాయల వరకు రాష్ట్ర కమీషన్ లో, 2 కోట్ల నుంచి 10 కోట్ల వరకు జాతీయ కమీషన్ లో కేసు వేసుకునే అవకాశం ఉంటుందన్నారు. అయితే అందుకు అయ్యే ఖర్చుకు సంబంధించి 5లక్షల వరకు ఎటువంటి ఫీజు



లేదని, 5 లక్షల నుంచి 10 లక్షల వరకు వంద రూపాయలు, 10 లక్షల నుంచి 20 లక్షల వరకు నాలుగు వంద రూపాయలు, 30 లక్షల నుంచి 50 లక్షల వరకు వెయ్యి వంద రూపాయలు చెల్లించాలని, అదే రాష్ట్ర కమీషన్ కు వెళ్ళినప్పుడు రూ.2500/- వరకు, జాతీయ కమీషన్ కు వెళ్తే రూ.7వేల వరకు పోస్టల్ ఆర్డర్ ద్వారా చెల్లించాలన్నారు. వినియోగదారుడు ఫిర్యాదు చేసిన 21 రోజుల్లో నెంబర్ ఇచ్చి 90 రోజుల్లో కేసులను పరిష్కరించే అవకాశం ఉంటుందన్నారు. కమీషన్ ఆర్డర్ ఇచ్చిన 45 రోజుల్లో నగదు చెల్లించాలని లేని యెడల 3 సం.లు జైలు శిక్ష, 25వేల నుండి లక్ష రూపాయల వరకు జరిమానా విధించే అవకాశం ఉంటుందన్నారు. 1986 యాక్ట్ ప్రకారం వినియోగదారుడు ఎక్కడ కొంటే అక్కడే కేసు వేసే అవకాశం ఉందని, కానీ 2019 చట్టంలో చేసిన సవరణల ప్రకారం వినియోగదారుడు ఎక్కడ కొన్న అతడు నివాసం ఉండే జిల్లాలో కేసు వేసుకునే వెసులుబాటును కల్పించడం జరిగిందన్నారు. ఈ కేసులను వినియోగదారుడే స్వయంగా వాదించుకొని న్యాయం పొందగలరని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి రాజా రఘువీర్, కెవిఆర్ కళాశాల ప్రిన్సిపాల్ కుమార్, సివిల్ సప్లైస్ డిఎం సంధ్యారాణి, ఆర్టీఓ లాల్ సింగ్ చౌహాన్, ఫుడ్ సేఫ్టీ అధికారి రాజగోపాల్, ఎల్డిఎం రామచంద్ర రావు, మున్సిపల్ హెల్త్ ఇన్స్పెక్టర్ విశ్వేశ్వర రెడ్డి, ఔషద నియంత్రణ అధికారి రమాదేవి, వినియోగదారుల సంఘం కార్యదర్శి శివమోహన్ రెడ్డి, సివిల్ సప్లైస్ సిబ్బంది, కెవిఆర్ కళాశాల, సిల్వర్ జూబ్లీ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు

కర్నూలు, పల్లె వెలుగు....క్రిస్మస్ పండుగని పురస్కరించుకుని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి వర్యులు మరియు జిల్లా ఇంఛార్జి మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రివర్యులు టి.జి. భరత్ జిల్లా ప్రజలకు మంగళవారం ఒక ప్రకటనలో క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

త్యాగం, ప్రేమ, కరుణ గొప్పతనాన్ని ఏసుక్రీస్తు తన బోధనల ద్వారా విశ్వ మానవాళికి తెలియచేసారని వారు తెలిపారు.. క్రీస్తు అనుసరించిన మార్గం ఎంతో ఆదర్శమన్నారు. ఏసుక్రీస్తు గొప్ప శాంతి దూత అని, శత్రువులను సైతం క్షమించమని చెప్పిన కరుణామూర్తి అని తెలిపారు. ఆయన చూపిన శాంతి మార్గంలో పయనించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంతో వెల్లి విరియాలని మంత్రులు ఆకాంక్షించారు..

జిల్లాలోని క్రైస్తవ సోదరసోదరీమణులు అందరూ క్రిస్మస్ వేడుకలను ఘనంగా, సంతోషంగా జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు..

## నష్టపోయిన రైతును ప్రభుత్వం ఆదుకుంటుంది.. ప్రభుత్వ చీఫ్ విప్ జీవి



గుంటూరు చీఫ్ బ్యూరో డిసెంబర్ 24 పల్లె వెలుగు.. నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని లిప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు రైతులకు భరోసా ఇచ్చారు. గత శనివారం కురిసిన అకాల వర్షంతో ఈపూరు మండలం కొండ్రముట్ల గ్రామంలో దెబ్బతిన్న వరి పంటను లిప్రభుత్వ చీఫ్ విప్ జీవీ వ్యవసాయ అధి అధికారులతో మరియు మక్కెన మల్లికార్జున రావు గారు కలిసి పరిశీలించారు. పంట నష్టపోయిన రైతులతో స్వయంగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అకాల వర్షంతో దెబ్బతిన్న పంట వివరాలను సమగ్రంగా ప్రభుత్వానికి నివేదించాలని చీఫ్ విప్ జీవి గారు వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రైతులు అధైర్య పడవద్దని నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని స్పష్టం చేశారు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ శుభాకాంక్షలు

**సమస్త మానవాళిని సన్మార్గంలో నడిపించడానికి ఏసుప్రభు జన్మించారు. సెమీ క్రిస్మస్ వేడుకల్లో ప్రభుత్వ విప్ మరియు శాసన సభ్యురాలు మాధవి రెడ్డి-**

కడప చీఫ్ బ్యూరో డిసెంబరు,24: పల్లె వెలుగు ప్రేమ, శాంతి, దయాగుణం కలిగి నసమస్త మానవాళిని సన్మార్గంలో నడిపించడానికి ఏసుప్రభు జన్మించారని ప్రభుత్వ విప్ మరియు శాసన సభ్యురాలు మాధవి రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ సమావేశహాల్లో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మరియు శాసన సభ్యురాలు మాధవి రెడ్డి మాట్లాడుతూ ప్రేమ, శాంతి, దయాగుణం కలిగి నసమస్త మానవాళిని సన్మార్గంలో నడిపించడానికి ఏసుప్రభు జన్మించారని ఆయన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ప్రభుత్వపరంగా నిర్వహించడం ఎంతో సంతోషించదగ్గ విషయం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం చేయడం జరుగుతుందని సమాజానికి తోడుగా అండగా ప్రజా సేవ చేసే విధంగా, నమ్మకాలకి, విశ్వాసాలకు అనుగుణంగా ఉంటుందని చెప్పారు. గత ప్రభుత్వం లో ఎక్కడ కూడా ఎప్పుడు కూడా ప్రభుత్వపరంగా పండుగలు చేయలేదని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ పండుగలను జరపడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల వారికి భద్రత కల్పించడం అవుతుందని చెప్పారు. రాష్ట్రంలో ఉన్న ఆర్థిక లోటును అధికమించి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందని చెప్పారు.

జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు మాట్లాడుతూ ప్రజల్లో శాంతి,ప్రేమ దయాగుణం నింపడానికే ఏసుప్రభు జన్మించారని అన్నారు. ఆయన సన్మార్గంలోనే ప్రతి ఒక్కరు నడవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ జిల్లా, రాష్ట్రం, దేశం అభివృద్ధి కోసం పనిచేయాలన్నారు.



టిడిపి పోలీట్ బ్యూరో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ దయామయుడు ఏసుక్రీస్తు వారి సన్మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ప్రతి వర్గానికి, ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా చేస్తామని అన్నారు.

తొలుత క్రిస్మస్ ట్రీ కి లైట్ వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో క్రిస్మస్ ప్రార్థన గీతాలను ఆలపించారు. ముందస్తు క్రిస్మస్ సందర్భంగా కేక్ కట్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఇమ్రాన్, క్రైస్తవ మత పెద్దలు శామ్యూల్, విజయ భాస్కర్, ప్రభుదాస్, జాన్,మహేష్, టిడిపి ఎస్టి సెల్ నాయకులు రమేష్ రెడ్డి, అధికారులు, ఇబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బాక్సింగ్ ఛాంపియన్షిప్ కు ఎంపికైన నంద్యాల నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థి



నంద్యాల జిల్లా బ్యూరో :-డిసెంబర్ 25 పల్లె వెలుగు.

నంద్యాల జిల్లాలోని నంద్యాల నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థి రాష్ట్రస్థాయి బాక్సింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ఏజీయం అంజన్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ కృషా? రెడ్డి తెలిపారు. బాక్సింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థి డి. మంజునాథ్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ కోవెలకుంట్ల పట్టణంలో నిర్వహించిన డిస్ట్రిక్ట్ ఇంటర్ జోన్ బాక్సింగ్, కరాటే ఛాంపియన్షిప్ పోటీలను నిర్వహించారని అన్నారు. ఈ పోటీల్లో నంద్యాల నారాయణ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థి బాక్సింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో బంగారు పతకం సాధించారని గుర్తు చేశారు. కళాశాలలో విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి బాక్సింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపికవ్వడం ఆనందంగా ఉందని, ఇందుకు శిక్షణ ఇచ్చిన కోచ్ ను కళాశాల ఏజీయం అంజన్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ కృషా? రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

# మంత్రి ఫరూక్ కు కృతజ్ఞతలు తెలిపిన ట్రాన్స్ జెండర్స్



నంద్యాల జిల్లా బ్యూరో :-డిసెంబర్ 25పల్లె వెలుగ స్థానిక నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ని ఇండియన్ నేషనల్ సమతా హైజాదస్ ఐక్య పోరాట సమితి నాయకులు పిడేసేలా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి ఫరూక్ ను , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ని సన్మానించుకొని కృతజ్ఞతలు తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్స్ ను అన్ని విధాలుగా తెలుగుదేశం పార్టీ అండదండలుగా ఉంటుందని గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో ఇళ్లస్థలాలు ఇవ్వడం జరిగిందని అలాగే ఇప్పుడు కూడా ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి హౌసింగ్ ద్వారా లోన్లు ఇప్పిస్తామని అదేవిధంగా వారికి కావాల్సిన అన్ని సదుపాయాలను ఏర్పాటు చేస్తామని ఏ ప్రభుత్వం చేయని విధంగా ట్రాన్స్ జెండర్స్ కు 4000 పింఛన్ ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీకే చెందుతుందని తెలిపారు అలాగే భవిష్యత్తులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో మాట్లాడి తెలంగాణ రాష్ట్రంలో ఏ విధంగా అయితే ట్రాన్స్ జెండర్స్ కు ట్రాఫిక్ కానిస్టేబుల్ పోస్టులు ఇచ్చారు అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ లో కూడా ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చే విధంగా వారితో చర్చిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ జెండర్స్ పార్వతమ్మ , ఉమా , షేక్ బాషా , చల్ల గీత , గౌరమ్మ



, వెలుగోడు అనిత , షేక్ ఉస్మాన్ , చార్మి , షేక్ మౌలాలి , సారధి , పూజ , షేక్ లింగాపురం మౌలాలి , లోకేష్ గౌడ్ , అమ్ములు , గంగ , స్వప్న , కే నీలిమ , డి సరోజమ్మ తదితరులు పాల్గొన్నారు.



## సిరివెళ్ల మండలంలో ఫశుగణన సర్వే కార్యక్రమం.

### మండల పశు వైద్యాధికారి దస్తగిరి.



పల్లె వెలుగు. డిసెంబర్ 24. సిరివెళ్ల. సిరివెళ్ల మండల పరిధిలోని ఎర్రగుంట్ల, రాజనగరం, గుంపర్ మాదిన్నె, జీనేపల్లి, ఖాదర్బాదర, వెంకటేశ్వర పురం, సిరివెళ్ల గ్రామాలలో పశుగనణ కార్యక్రమం జరుగుతూ ఉందని పశువైద్యాధికారి దస్తగిరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి పశువులను లెక్కించి రిజిస్టర్ చేయడం జరుగుతుందనీ అన్నారు . ఆవులను బర్రెలను, ఎద్దులు, కోళ్లు, లెక్కించడం జరుగుతుందన్నరు. ఈ యొక్క కార్యక్రమం 2025 ఫిబ్రవరి నెల ఆఖరు వరకు సర్వే కార్యక్రమం నిర్వహిస్తామనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి, శ్రీకృష? దేవరాయ రెడ్డి, రాజనగరం, తులసమ్మ ఎర్రగుంట్ల, విజయమ్మ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాగొట్టుకున్న రూ. 1 లక్ష 25 వేలు రికవరీ చేసి బాధితురాలికి అప్పగించిన ... కర్నూలు త్రీ టౌన్ పోలీసులు.

## కృతజ్ఞతలు తెల్పిన బాధితురాలు.



**కర్నూలు పల్లె వెలుగు** ..ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) ద్వారా ఫిర్యాదులు స్వీకరించి పరిష్కారం చేస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు కి, కర్నూలు జిల్లా ఎస్పీ జి. బింధు మాధవ్ ఐపియస్ కి, కర్నూలు మూడవ పట్టణ పోలీసులకు బాధితురాలు బుధవారం కృతజ్ఞతలు తెలిపారు.కర్నూలు , బుధవార పేటకు చెందిన నస్రేనా సుల్తానా బాధితురాలు. ఆమె ఉద్యోగం కొరకు ఆన్ లైన్ లో ప్రయత్నిస్తున్నప్పుడు తెలంగాణ రాష్ట్రం. హైదరాబాద్ కు చెందిన అనిల్ యాదవ్ సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి బాధితురాలైన నస్రేనా సుల్తానాకు సైబర్ మోసానికి గురి చేశాడు. గత నెల లో కర్నూలు జిల్లా ఎస్పీ నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఎస్పీ జి. బింధు మాధవ్ ఐపియస్ కి ఫిర్యాదు చేసి విన్నవించారు. ఈ విషయం పై కర్నూలు జిల్లా ఎస్పీ కర్నూలు త్రీ టౌన్ పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. కర్నూలు త్రీ టౌన్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సాంకేతికతను ఉపయోగించారు. త్వరితగతిన పరిష్కారం చేసి బాధితురాలు పొగొట్టుకున్న రూ. ఒక లక్ష 25 వేలు రికవరీ చేసి అందజేశారు.

## 30 వ వార్డు ఎమ్మెస్ నగర్ సచివాలయం ఆకస్మిక తనిఖీ చేసినసిమున్సిపల్ కమిషనర్

**నంద్యాల ప్రతినిధి :-డిసెంబర్ 25 పల్లె వెలుగు**

స్థానిక నంద్యాల పట్టణంలో మునిసిపల్ కమిషనర్ 30 వార్డు ఎమ్. ఎస్. నగర్ సచివాలయం తనిఖీ చేయడం జరిగింది. అలాగే వార్డుల నందు సివిల్ వర్క్స్ సంబందించి మునిసిపల్ కమిషనర్ , మున్సిపల్ డి ఈ , ఏ.ఇ. లు, ఫీల్డ్ నందు ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది.



# జాతీయ వినియోగ దారుల దినోత్సవం

## రక్షణ చట్టం-2019 పట్ల సరైన అవగాహన కలిగి ఉండాలి



**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 24 .పల్లె వెలుగు )**:నంద్యాల కలెక్టరేట్ నందు గల వీడియో కానారేన్స్ హాల్ నందు జరిగిన జాతీయ వినియోగ దారుల దినోత్సవం, 2024 సందరరేగా నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ విషు? చరణ్ విశిష్ట అతిదిగా విచ్చేసినారు. ఇంచార్జ్ జిల్లా పౌర సరఫరాల అధికారి రాజు అధ్యక్షతన జరిగిన జాతీయ వినియోగ దారుల దినోత్సవం ఉద్దేశించి గౌరవ జిల్లా జాయింట్ కలెక్టర్ వారు మాట్లాడుతూ, వినియోగదారుల సంక్షేమం కోసం వారికి అవగాహన కల్పించడం కోసం వారి హక్కులు గుర్తు చేయడం కోసం ప్రతి యేటా ఇట్టి ఉత్సవాలు జరుపబడుచున్నవి.వినియోగదారులకు ఏదోఒక విషయముపై అవగాహన పెంచేందుకు జాతీయ వినియోగదారుల దినోత్సవం ఒక ముఖ్యమైన సందరరేగా మారింది. జాతీయ వినియోగ దారుల దినోత్సవం-2024 వ సంవత్సరం నకు గాను భారత ప్రభుత్వం వారు నిర?యించిన ఇతివృత్తం "వినియోగదారు న్యాయపాలనకు వర్చువల్ విచారణలు మరియు డిజిటల్ సౌలభ్యం "వర్చువల్ హియరింగ్ అనగా ఆడియో- విజువల్ ద్వారా నిర్వహించబడే కోర్టు విచారణలు, వర్చువల్ హియరింగ్ యొక్క ప్రయోజనాలు, వర్చువల్ హియరింగ్ యొక్క ప్రతికూలతలు గురించి మరియు ఈకామర్స్ ఫ్లాట్ ఫార్మ్స (ఆన్ లైన్) వస్తువులు తయారుచేస్తున్న కంపెనీలకి, వాటిని కొనుగోలు చేస్తున్న వినియోగదారులకీ మధ్య వారధిగా మాత్రమే ఉంటాయి.కేవలం విశ్వసనీయత ఆధారంగా కొనుగోలుదార్లు కొనుగోలు చేయాలనీ, ప్రతి వినియోగదారుడు డిజిటల్ లావాదేవీలు మరియు సమాచార మార్పిడి చేసేటప్పుడు కొన్ని స్వీయ జాగ్రత్తలు పాటించాలని, తాను కొనుగోలు చేసిన వస్తు సేవల విషయంలో మోసపోయిన వినియోగదారులు అందుబాటులో ఉన్న పరిష్కార వేదికలను ఆశ్రయించడానికి ఏమాత్రం వెనుకాడకూడదు.ప్రతి వినియోగదారుడు వినియోగదారుల రక్షణ చట్టం-2019 పట్ల సరైన అవగాహన కలిగి ఉండాలి. ఒకవేళ వస్తు సేవల కొనుగోలు విషయంలో మోసపోతే సంభందిత అధికారులకు ఫిర్యాదు చేయడానికి ముందుకు రావాలి. మన నిర్లిప్తత మార్కెట్ మోసాలకు ఆజ్యం పోసినట్లవుతుంది. కాబట్టి మనం చేసే ఫిర్యాదు వల్ల మనకే కాదు, సమాజానికి కూడా మేలుచేసినవారమవుతాం. పరిష్కారానికి వీలు

వినియోగాదారునికి సత్వర న్యాయం సులభమైన విధానంలో అందించే విధంగా, సరళతరం , శక్తివంతం సత్వర పరిష్కారానికి వీలు కల్పించేందుకు రాష్ట్ర కమిషన్ మరియు జిల్లా కమీషన్లను బలోపేతం చేయబడ్డాయి. కావున బాధిత వినియోగదారులు మరింత ఉత్సాహంగా ఈ న్యాయవ్యవస్థను ఆశ్రయించి లబ్ధి పొందగలరని ఆశిస్తున్నాము. ఈ కార్యక్రమమునకు హాజరైన ఇతర జిల్లా అధికారులు జాతీయ వినియోగ దారుల దినోత్సవం, 2024 గురించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు, జిల్లా వ్యవ సాయ అధికారి మరియు సహాయ పౌర సరఫరాల అధికారి రవి బాబు, జిల్లా వినియోగ దారుల అధ్యక్షుడు అమీర్ బాష, విజయ కుమార్, బొళ్ల ప్రసాద్, రజనికాంత్, శ్రీనివాసులు, సిఎస్ డిటి లు ప్రసాద్ రావు, శేఖర్ రెడ్డి ఫకీర్ అహ్మద్, కిషోర్ కుమార్, నాగేశ్వర్ రెడ్డి మరియు జిల్లా నలుమూలల నుండి విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# యూనియన్ బ్యాంకు లోని ఏటీఎంలో క్రెడిట్ - డెబిట్ లు సక్రమంగా పని చేసేలా చూడాలి.

## రామిరెడ్డి పల్లె గ్రామ నాయకులు.



**బనగానపల్లె నియోజకవర్గం:- సంజామల మండలం :- డిసెంబర్ 25 పల్లె వెలుగు** సంజామల మండలం పేరుసోముల గ్రామంలోని యూనియన్ బ్యాంకులోని %ూువీ% లో క్రెడిట్ - డెబిట్ లు సంక్రమంగా పనిచేసేలా చూడాలని బ్యాంకు మేనేజర్ కి పేరుసోముల , రామిరెడ్డి పల్లె గ్రామనాయకులు శివశంకర్ రెడ్డి, మద్దిలేటి రెడ్డి, వేంకటేశ్వర రెడ్డి, చిన్న శేఖర్ రెడ్డి వినతిపత్రం అందించారు.

# ముందస్తుగా క్రిస్మస్ వేడుకలు..

## శాంతికి సంతోషానికి చిహ్నాం క్రిస్మస్ పండుగ




**ఆత్మకూరు డిసెంబర్ 24 పల్లె వెలుగు** ఆత్మకూరు పట్టణంలోని జి పుల్లారెడ్డి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం ముందస్తుగా క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో హెడ్మాస్టర్ చాంద్ బాష అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ సాయి ప్రణీత్ హాజరయ్యారు .ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూశాంతికి ,సంతోషానికి చిహ్నాం క్రిస్మస్ పండుగ అని, భారతదేశం మతసామరస్యానికి ప్రతీక అన్నారు. జీసస్ శాంతికి ప్రతిరూపమని, అలాంటి వారి నుంచి అందరూ తమకు చెడు చేసిన మంచిని పంచే తత్వాన్ని ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలన్నారు. చిన్నారులు క్రీస్తు జనన రూపకమును చక్కగా ప్రదర్శించారు. చిన్నారులు మరియమ్మ, ఏసేపు దేవదూతలు, జ్ఞానులు, హేరోజు రాజు, శాస్త్రులు, గొల్లలు, క్రిస్మస్ ట్రీ తదితర వేషధారణలతో చిన్నారులను అలరించారు. అనంతరం కేకులు కట్ చేసి చిన్నారులకు పంచిపెట్టారు. చిన్నారులు వేసిన పలు వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ముందుగా విద్యార్థినీ , విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ , ఉపాధ్యాయులు విద్యార్థినీ , విద్యార్థులు పాల్గొన్నారు.

# వాటర్ షెడ్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 24 .పల్లె వెలుగు** ):భూగర్భ జలాలను పెంచడమే వాటర్ షెడ్ ముఖ్య ఉద్దేశ్యమని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. మంగళవారం సంజామల మండలంలోని ఆకుమల్ల గ్రామంలో వాటర్షెడ్ పథకం కింద చేపట్టిన చెక్ డాములు, ఫారం ఫండ్స్, మినీ పర్కులేషన్ ట్యాంకులు, గార్బేజ్ స్ట్రక్చర్లు తదితర పనులను పరిశీలించారు. అనంతరం గ్రామ సచివాలయంలో వాటర్ షెడ్ కమిటీ సభ్యులతో సమావేశమై వాటర్ షెడ్ వల్ల కలిగే ప్రయోజనాలను కలెక్టర్ వివరించారు. అట్టడుగున ఉన్న భూగర్భ జలాలను పైకి తీసుకురావడానికి వాటర్ షెడ్లు ఉపయోగపడతాయన్నారు. భూమిపై పడ్డ వర్షపునీరు వృధాగా పోకుండా ప్రతి నీటి బిందువును భూమిలోకి ఇంకింప చేసి భూగర్భ జలాలను పెంచడమే వాటర్ షెడ్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. కొండలు, వాగు వంకల నుండి నీటిని సంరక్షించి నీటి నిల్వకుంటలు, పొలాల నుండి మట్టి కొట్టుకుపోకుండా అడ్డుగా రాతి కట్టలు, ఇరువైపులా మొక్కలు నాటడం, చెట్లు పెంచడం కందకాల త్రవ్వకం, ఊట కుంటలు, డగవుట్ ఫాండ్స్, ఇంకుడు గుంతలు తదితర పనులు చేపట్టి నీటిని సంరక్షించుకొని అవసరమైనప్పుడు పొలాలకు వినియోగించుకోవచ్చున్నారు. ఉపాధి హామీ కింద చేపట్టే పనులు కమిటీ సభ్యుల ఆమోదంతో ప్రతిపాదనలు పంపాలన్నారు. జిల్లాలో ఇంకా 20లక్షల పని దినాలను ఉపాధి వేతనదారులకు కల్పించాల్సి ఉందని... సంజామల మండలంలో ఉపాధి పనులకు ఎక్కువగా అవకాశాలు ఉన్నాయని వేతన దారులను మోటివేట్ చేసి లేబర్ బడ్జెట్ ను పెంచాలని ఏపీఓ, ఎంపీడీఓలను కలెక్టర్ ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి వేతన దారుడికి రోజుకు 300 రూపాయలు అందిస్తోందని అయితే ఈ జిల్లాలో రోజుకు 245 రూపాయల కూలి మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. లేబర్ బడ్జెట్ ఎంత పెరిగితే అంత మెటీరియల్ కాంపోనెంట్ వస్తుందని ఆ నిధులతో గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైన్లు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు.అనంతరం సచివాలయ సిబ్బందితో కలెక్టర్ మాట్లాడుతూ సమయపాలన పాటించడంతోపాటు నిర్దేశించిన పనులు నిరీ?త కాలవ్యవధిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు.హౌస్ హోల్డ్ సర్వే, జియో ట్యాగింగ్ తదితర అంశాలపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. సచివాలయ ముందుభాగంలో పారిశుద్ధ్యం సరిగ్గా లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేస్తూ సచివాలయంతో పాటు పరిసర ప్రాంతాలను కూడ పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు వివిధ సంక్షేమ కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. సోలార్ ఇంజన్లు తదితర వాడకాలపై నిర్దిష్టమైన సూచనలు జారీ చేయాలన్నారు.

సచివాలయంలో టాయిలెట్ నిర్మాణానికి సర్పంచ్ సహకారం తీసుకొని ఏర్పాటు చేయించాల్సిందిగా పంచాయితీ సెక్రటరీని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణపై విఆర్ఓ, సర్వేయర్లతో మాట్లాడుతూ ఫిర్యాదులను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. డ్వామా పిడి జనార్దన్ రెడ్డి, వాటర్ షెడ్ అడిషనల్ పిడి మాధవీలత, ప్రాజెక్ట్ ఆఫీసర్ విజేత, గ్రామ సర్పంచ్, ఎంపీడిఓ,ఏపీడి, ఎపిఓ తదితరులు కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

# 2025 నూతన సంవత్సర చర్చ్ క్యాలెండర్ విడుదల చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల జిల్లా బ్యూరో :-డిసెంబర్ 25 పల్లె వెలుగు** నంద్యాల స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు మాజీ కౌన్సిలర్ రవి మరియు పాస్టర్స్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర 2025 చర్చి క్యాలెండర్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ విడుదల చేయడం జరిగింది.

# బనగానపల్లె మోడల్ స్కూల్ లో ఘనంగా రామానుజన్ జయంతి




**నంద్యాల బ్యూరో :- బనగానపల్లె :-డిసెంబర్ 25 పల్లె వెలుగు** గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని అందులో భాగంగా బనగానపల్లె మోడల్ స్కూల్ లో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ప్రిన్సిపల్ రామలక్ష్మి ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారతదేశానికి చెందిన గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ చిన్న వయస్సులోనే గొప్ప గొప్ప సిద్ధాంతాలను కనుగొని దేశ విదేశాలలో భారత ఖ్యాతిని నిలిపిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. గణిత ఉపాధ్యాయులు ఇమ్రాన్ ఆధ్వర్యంలో గణితంలో ప్రతిభ చూపించిన ఇంటర్ విద్యార్థులు మాధవ్, జెమీమా, టెన్త్ విద్యార్థిని పావని కి ప్రోత్సాహకాలను అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శేఖర్, ఎస్ఎంసి చైర్మన్ సైఫుల్లా, గణిత ఉపాధ్యాయులు ఖాద్రి, సుమలత, మిగతా ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగినది.

# పర్యావరణ పరిరక్షణకై జనవరి వేడుకలను పూల మొక్కలతో జరుపుకుందాం

## - రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్

**నంద్యాల బ్యూరో . డిసెంబర్ 24 .పల్లె వెలుగు** ):రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ముద్రించిన "జనవరి వేడుకలను పూల మొక్కలతో జరుపుకుందాం" అనే బ్యానర్లను రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆవిష్కరించారు. జనవరి శుభాకాంక్షలు తెలియజేయడానికి విచ్చేసే తన అభిమానులు, కార్యకర్తలు శ్రేయోభిలాషులు అందరూ స్వీట్స్, పూలదండలు, బొకేలు కాకుండా పూల మొక్కలతో, నోటు పుస్తకాలతో శుభాకాంక్షలు తెలియజేయాలని మంత్రి ఫరూక్ సూచించారు. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో పూల మొక్కలతో, నోటు పుస్తకాలతో జనవరి వేడుకలు జరుపుకుందామని ఏర్పాటుచేసిన బ్యానర్లను ఆవిష్కరించే కార్యక్రమంలో మంత్రి ఫారుక్ తో పాటు పాల్గొన్న తెలుగుదేశం నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ మన నంద్యాల పట్టణంలో ప్రతి ఒక్కరం పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని, జనవరి ఒకటో తారీఖున ప్రతి ఒక్కరం ఒక మొక్క నాటాలని పిలుపునిచ్చారు. ఈ విషయంలో రెడ్ క్రాస్ సంస్థ చాలా సంవత్సరాలుగా కృషి చేస్తుందని, మరియొకసారి జిల్లా ప్రజలందరికీ ఈ విషయమై అవగాహన కల్పిస్తున్న రెడ్ క్రాస్ వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, వైస్ చైర్మన్ మారుతి కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉస్మాన్ భాష, ఆర్గాన్ డొనేషన్ మోటివేషన్ కోఆర్డినేటర్ ఆనంద్ గురూజీ, రెడ్ క్రాస్ జిల్లా కోఆర్డినేటర్ అబ్దుల్ సమీ తదితరులు పాల్గొన్నారు.

Editer :M Mahesh Babu, Sai Aishwaryam Apartment,Near Bharatha Matha Temple B block,Flat no 105, Tekke,Nandyal- (Dist)AP Pin.code:518501 Cell No: 9849499960 9059696959

పల్లె వెలుగు
బుధవారం 25-12-2024

## భూమా దంపతుల ఆశయం క్రీడల ప్రోత్సహించాం



**ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ పల్లె వెలుగు** భూమా శోభా నాగిరెడ్డి జయంతి సందరరేగా ఏర్పాటుచేసిన సూపర్ సిక్సర్స్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ లో మొదటి బహుమతి గెలుచుకున్న నంద్యాల జట్టు రెండవ బహుమతి దొర్నిపాడు మండలం చాకరాజు వేముల జట్టులకు ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి నగదు బహుమతులు మెమంటోస్ అందజేశారు ఈ సందరరేగా టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి మాట్లాడుతూ తమ తల్లిదండ్రుల భూమా దంపతుల ఆశయం మేరకు ఆళ్లగడ్డ నియోజకవర్గ యువ క్రీడాకారులను ప్రోత్సహించడమే భూమా కుటుంబం యొక్క ముఖ్య ధ్యేయమనిఆయన తెలిపారు.

## భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి కలిసిన పిపి బత్తిన శివప్రసాద్



**ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 24 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ 5వ అదనపు జిల్లా కోర్టు పిపి గా సీనియర్ న్యాయవాది బత్తిన శివప్రసాద్ రావు నియామకమైన సందరరేగా మంగళవారం నాడు ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేశారు. పీపీగా నియమితుడైన బత్తిన శివప్రసాద్ రావు న్యాయవాదికి టీడీపీ యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి అభినందనలు తెలిపారు సీనియర్ న్యాయవాది రమణయ్య ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

## డాక్టర్ అంటే ఎవరు? పరీక్ష పేపర్‌లో ఓ కుర్రాడు రాసిన జవాబు చూస్తే నవ్వాపుకోలేరు..

గతంలో చిన్న వయసు పిల్లల్ని పెద్దయ్యాక ఏం అవుతావని అడిగితే.. చాలా మంది పిల్లలు %--%డాక్టర్%--% అనే సమాధానం చెప్పేవారు. అయితే కొందరు డాక్టర్ల తీరు వల్ల పవిత్రమైన ఆ వృత్తి పట్ల చిన్న పిల్లలకు కూడా చులకన భావం ఏర్పడింది.

డాక్టర్లు అంటే దేవుళ్లు అనే రేంజ్ నుంచి, జాలి లేని వ్యాపారస్తులు అనే రేంజ్‌కు వెళ్లిపోయింది.

తాజాగా ఓ పరీక్షలో విద్యార్థి రాసిన జవాబు చూస్తే నిజమే అనిపించకమానదు. ఆ పరీక్ష పేపర్ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో చాలా మంది నెటిజన్లు కూడా అదే తరహాలో తమ స్పందనలను తెలియజేశారు. ఆ ఫన్నీ ఆన్సర్ షీట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది ..

ట్విటర్ హ్యాండిల్‌లో ఆ ఆన్సర్ షీట్ షేర్ అయింది. వైరల్ అవుతున్న ఆ ఆన్సర్ షీట్ ప్రకారం.. %--%డాక్టర్ అంటే ఎవరు%--% అనే ప్రశ్నకు ఓ విద్యార్థి తనదైన శైలిలో ఫన్నీ సమాధానం ఇచ్చాడు. %--%డాక్టర్ అంటే.. పిల్స్ (మాత్రలు)తో మీ జబ్బులను చంపి, తర్వాత బిల్స్‌తో మిమ్మల్ని చంపే వ్యక్తి%--% అని సమాధానం ఇచ్చాడు. ఆ సమాధానం చూసిన టీచర్‌కు ఏం చేయాలో అర్థం కాలేదు. చివరకు ఐదుకు ఐదు మార్కులు వేసి ఆ ఆన్సర్ షీట్‌ను సోషల్ మీడియాలో షేర్ చేశాడు. ఆ ఆన్సర్ షీట్ కాస్తా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.







## గాయకుడు మహమ్మద్ రఫీ పాట వింటే ఆ అనుభూతి సుమధురం:-డాక్టర్ టేకూరి. నాగేశ్వరరావు-:

**పాములపాడు డిసెంబరు 24 పల్లె వెలుగు** పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామానికి చెందిన అంతర్జాతీయ సమాజ సేవకుడు %ఆ% సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు హిందీ పాటల మహా గాయకుడు మహమ్మద్ రఫీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా వరల్డ్ హ్యూమన్ రైట్స్ అవార్డు గ్రహీత %ఆ% అంతర్జాతీయ సమాజ సేవకుడు డాక్టర్ టేకూరి. నాగేశ్వరరావు మాట్లాడుతూ మధుర గాయకుడు మహమ్మద్ రఫీ గళం విప్పితే గంధర్వగానం

మాధుర్యానికి
చిరునామా ఆ గొంతు
తరాలు మారినా,
ఆస్వాదించడమే
మన వంతు అయిందన్నారు.
అందులో అంతులేని మత్తు,
ఆయన పాటలు
వినడమే గమ్మత్తు అన్నారు.
మొహమ్మద్ రఫీ
మధురగీతాలతోనే
అనునిత్యం ఆయన సెల్ఫీ,
వందల కొద్దీ పాటలు పాడి,
ఎన్నో సినిమాల
హిట్టుకు బాటలు వేసిన గొప్ప గాయకుడు అన్నారు.
లిఎప్పటి బైజుబవ్రా
లిదునియాకే రఖువాలే
లిసును దర్ధుబరే మెరే నాలే
ఈ పాట ఎవరైనా వినాల్సిందే అని,
రఫీ గాత్రం,
శ్రోతలనుజి
ముగ్ధులను చేసే
మహామంత్రం,
బాలీవుడ్ సినిమాల
సక్సెస్ సూత్రం మహమ్మద్ రఫీ పాటలే అని అన్నారు.

రపీకి ముందు సైగల్
హవా నడిచినా,
ఆయనకు సమకాలికంగా
ముఖేష్, మన్నాడే,
మహేంద్ర కపూర్,
కిశోర్ కుమార్
జమానా సాగినా కూడా
హిందీ పాటకు
చిరునామా మహమ్మద్ రఫీ అని అన్నారు.
ఎవరైనా,ఎంతటి వారైనా
రపీకి ముందూ వెనకా అంతే
బాక్సాఫీస్ ఆయన మౌత్ పీస్ లోనే ఉందన్నారు.

పదిహేడు భాషల్లో పాటలు పాడి, అవన్నీ కూడా మహమ్మద్ రఫీ
తెలుగు ప్రేక్షకులకూ కూడా
అందించాడన్నారు.
తన గానామృత కాఫీ..
ఎంతవారు గాని
వేదాంతులైన గానిలి
ఆ మధురగాయకుడి
పాటకు ఎవరైనా ఫిదా అయిపోతారన్నారు.
హసీనా ఓ హసీనాలి అంటూ
గొంతెత్తితే తేనెలు
గ్రోలుకోవడమే సదా
నేడే తెలిసింది
ఈనాడే తెలిసిందిలి
తీయని పాటకు రూపం వస్తే
అది రఫీలాగే ఉంటుందని
తెలుగు పాటకు
హిందీ యాస
కానీ లిఆరాధన సినిమాకి
ఆ ముద్ద గొంతే శ్వాస
తాను దూరమై వెళ్ళినా
నీకేలా ఇంత నిరాశ
అనుకోకుండా ఆయన పాడిన వందలాది మధురగీతాలను
వింటూ ఉండడమే
అభిమానులుగా
మనకు తెలియని ఆనందం, మధురమైన అనుభూతి కలిగిస్తుందన్నారు.

మళ్లీ వస్తానన్న
అమర గాయకుడు
క్యా హువా తేరే వాదా
“మళ్లీ నీ పాట కోసం
వేచి చూడడమే మా ఇరాదా హై” అని సింగపూర్ తెలుగు సమాజం సంఘం తరపున ఉపాధ్యక్షుడు %ఆ% అవార్డు గ్రహీత, అంతర్జాతీయ సమాజ సేవకుడు డాక్టర్ టేకూరి. నాగేశ్వరరావు అన్నారు.



## రైతులు బయో మందులు వాడకం తగ్గించాలి-ఏడిఏ




**పాములపాడు డిసెంబర్ 24 పల్లె వెలుగు** రైతులు పొలాలలో బయో మందుల వాడకం తగ్గించాలని ఏడిఏ రామాంజనేయులు అన్నారు మంగళవారం పాములపాడు మండలంలోని ఎర్రగోడూరు, భానుముక్కల గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు జరిగింది. ఈ ఈ సందరరేగా ఆంజనేయ వ్యవసాయ సహాయ సంచాలకులు, ఆత్మకూరు వారు మాట్లాడుతూ పంటల బీమా 31వ తేదీ ఆఖరి తేదీ కావున అందరూ పంటల బీమా చేసుకోవాల్సిందిగ రైతులను కోరారు మినుములో మీరు బయోలు వాడడం తో తెల్ల దోమఉధృతి ఎక్కువ అవటం జరుగుతుంది. కావున రైతులు బయెలు మందులు పిచికారి చేయవద్దు అన్నారు. పచ్చ అట్టలు పెట్టి మినుము పంటల దోమ ముదిరితే తగ్గించుకోవాలి అన్నారు. మండల వ్యవసాయఅధికారి పనీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు తమ ఇంటి లొ ప్రకృతి వ్యవసాయం చేయాలని చెప్పి రైతులకు ప్రకృతి వ్యవసాయంపై పలు సూచనలు చేశారు

ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి దుర్గ చరణ్, గ్రామ వ్యవసాయ సహాయకులు సాజిద్ భాష, ఎంపీ ఓ ఇలియాస్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మట్కా బీటర్లు అరెస్టు రూ.1,02,070 /- స్వాధీనం

### -త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ సూర్య మౌళి




**నంద్యాల క్రైమ్. డిసెంబర్ 24 . పల్లె వెలుగు** :నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు జిల్లాలో అసాంఘిక కార్యకలాపాల నియంత్రణలో భాగంగా మట్కా,జూదం మొదలగునవి నియంత్రించుటకు నంద్యాల 3 టౌన్ ఇన్స్పెక్టర్ సూర్య మౌళి మరియు ఎస్సై సత్యనారాయణ వారి సిబ్బంది సహాయంతో విశ్రుత తనిఖీలు చేయుచుండగా నంద్యాల టౌన్ నూనెపల్లి జిలేబి సెంటర్ వద్ద ఇద్దరు వ్యక్తులు మట్కా ఆడుటకు ప్రజలను ప్రేరేపించి వారి వద్ద నుండి డబ్బులు వసూలు చేయు చేయుచుండగా వారిని పట్టుకుని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి మట్కాకు సంబందించిన చీటీలను 1,02,070 /- (అక్షరాల ఒక లక్ష రెండు వేల డెబ్బై )రూపాయలను తదుపరిచర్య నిమిత్తం స్వాదినం చేసుకోవడమైనది.ముద్దాయి షేక్ జమాల్ బాష %నా/శీ% షేక్ మహమ్మద్ ముస్తఫా, వయస్సు 24 సంవత్సరములు కొలిమిపేట, నూనెపల్లి నంద్యాల టౌన్.బొగ్గు నాగేంద్రుడు ఏ చిన్న బాలుడు , వయసు 39 బుక్కపురం, తిమ్మాపురం, మహానంది మండలం,స్వాదినం చేసుకున్న నగదు మట్కాకు సంబందించిన చీటీలను మరియు 1,02,070/- రూపాయల నగదు.ఈ సందరరేగా త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ సూర్యమౌళి గారు మాట్లాడుతూ ఎవరైన ప్రజలకు అధిక డబ్బులు వస్తాయని ఆశ చూపించి పేద ప్రజల జీవితాలను మట్కా అనే జూదం వైపు మరల్చి వారి జీవితాలను నాశనం చేయుటకు పాల్పడిన అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.

## నాటు సారా తయారీ భట్టిలపై ఎక్సైజ్ పోలీస్ దాడులు.

**నందికొట్కూరు డిసెంబర్ 24 పల్లె వెలుగు** కర్నూల్ జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీదేవి ఆదేశాల మేరకు, నంద్యాల జిల్లా ఎక్సైజ్ ఆఫీసర్ రవికుమార్ సూచనల మేరకు మంగళవారం నందికొట్కూరు మండల పరిధిలోని కొళ్ల బావాపురం గ్రామానికి దక్షిణ దిశగా ఉన్న అటవీ ప్రాంతంలో నాటు సారా తయారీ భట్టి లపై నందికొట్కూర్ ఎక్సైజ్ సిఐ రామాంజనేయులు, ఎస్సై జఫ్రుల తమ సిబ్బందితో కలిసి ఆకస్మిత దాడులు కొనసాగించారు. ఈ దాడుల్లో నాటు సారా తయారు కి సిద్ధం చేసిన 1600 లీటర్ల బెల్లం ఉట డ్రమ్ములను, 20 లీటర్లు నాటుసారా ను ధ్వంసం చేసినట్లు సిఐ రామాంజనేయులు తెలిపారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ నాటుసారా తయారుచేసిన, విక్రయించిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ దాడుల్లో నందికొట్కూర్ ఎక్సైజ్ పోలీస్ హెడ్ కానిస్టేబుల్స్ శంకర్ నాయక్, పద్మనాభం, కానిస్టేబుల్స్ శివన్న, సుధీర్ కుమార్, మధు కుమార్ పాల్గొన్నారు.

